మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 86 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## ఘనంగా బోనాల జాతర నిర్వహణ

### అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

హైదరాబాద్, (ప్రజా మంటలు): ఈ ఏడాది ఘనంగా నెల రోజులపాటు బోనాల పండుగను నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆషాఢ మాసం బోనాలపై హైదరాబాద్ కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. పండగ సమీపిస్తున్న నేపథ్యంలో వివిధ డిపాట్‌మెంట్ చేయాల్సిన ఏర్పాటు, హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న గుడిలకి విద్యుత్ అలంకరణ ,భక్తులకు తాగు ఏర్పాట్లు ,విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడడం ,దేవాలయాల వద్ద భద్రత ,పార్కింగ్ ప్రదేశాలు తదితర అంశాలపై మంత్రి అధికారులతో చర్చించారు. హైదరాబాద్ పరిధిలో 2 వేల 400కు పైగా దేవాలయాలు న్నాయని.. బోనాల సందర్భంగా ఆలయాలకు ఇచ్చే నిధులు పెంచుతామని ఈ సందర్భంగా తెలిపారు. 28 ప్రముఖ ఆలయాలకు ప్రజాప్రతినిధులే పట్టు వస్త్రాలు సమర్పిస్తారని మంత్రి వెల్లడించారు.

# కేబినెట్ విస్తరణపై కసరత్తు ముమ్మరం

### విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్!

### జులై మొదటివారంలో కేబినెట్ విస్తరణకు చాన్స్



హైదరాబాద్, (ప్రజా మంటలు): స్థానిక సంస్థల ఎన్నికల వేళ కేబినెట్ విస్తరణ దృష్టి సారించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ వ్యవహారంపై ఇప్పటికే కాంగ్రెస్ హైకమాండ్‌తో మంతనాలు జరిపారు. దాదాపు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టు అంతర్గత సమాచారం. తెలంగాణలోని ముఖ్యనేతలు ఇప్పటికే కాంగ్రెస్ పెద్దలతో తమకున్న సంబంధాల ద్వారా లాబీయింగ్ మొదలుపెట్టారు. అంతా అనుకున్నట్లు జరిగితే జులై మొదటివారంలో కేబినెట్ విస్తరణ ఉంచవచ్చని అంటున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రితోపాటు 12 మంది మంత్రివర్గంలో ఉన్నారు. మరో ఐదారుగురు ఛాన్స్ ఉన్నా, ఈసారి ఐదుగురుకి చోటు కల్పించాలని భావిస్తున్నారట. రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో కొన్ని జిల్లాలకు ఎక్కువ ప్రాతినిధ్యం దక్కగా, కొన్ని జిల్లాలకు అసలు చోటు లేదు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు సంబంధించిన నేతలెవ్వరూ లేరు. ఈసారి ఆయా జిల్లాలకు ఛాన్స్ ఇవ్వాలన్నది అసలు పాయింట్. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి చాలామంది జాయిన్ అయ్యారు.. మరికొందరు రేపోమాపో కాంగ్రెస్‌లోకి రావాలని భావిస్తున్నారు. తమకు మంత్రివర్గం లో చోటు లేకపోయినా, మిగతా పదవులు ఇవ్వాలని కోరుతున్నట్లు పొలిటికల్ సర్కిల్స్ సమాచారం. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ముదిరాజ్‌లకు ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పెద్దలు. వారిలో ముక్తల్ నుంచి శ్రీహరికి రావచ్చని అంటున్నారు. రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, ప్రేమసాగర్, సుదర్శన్‌రెడ్డి, మైనార్టీల నుంచి ఒకరు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒక స్థానాన్ని ఖాళీగా ఉంచి, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత దాన్ని భర్తీ చేయాలని భావిస్తున్నారట సీఎం రేవంత్‌రెడ్డి. కేబినెట్ విస్తరణ తర్వాత నాలుగైదు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం.


# వ్యవస్థలను బీజేపీ కబ్జా చేసింది

### కబ్జా చేయడం వల్లే పేపర్ లీకేజీలు

### బీజేపీ ప్రతి పదవికి తమ వ్యక్తులను పెడుతుంది

### విద్యా వ్యవస్థను ఒక సంస్థ కబ్జా చేసింది

### కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ,జూన్20 (ప్రజా మంటలు): దేశంలో కొనసాగుతున్న నీట్, యూజీసీ-నెట్ వివాదంపై కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. అన్ని వ్యవస్థలను భారతీయ జనతా పార్టీ స్వాధీనం చేసుకున్నందున అన్ని పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామ్ నీట్‌పై తీవ్ర దుమారం రేగుతున్న నేపథ్యంలో, పరీక్షల సమగ్రత దెబ్బతినే అవకాశం ఉందన్న నేపథ్యంలో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ యూజీసి ని ని రద్దు చేయాలని ఆదేశించిందన్నారు. ఈ విషయాన్ని సీబీఐకి అప్పగించిందన్నారు రాహుల్ గాంధీ. బీజేపీ ప్రతి పదవికి తమ వ్యక్తులను పెడుతుందని, అందుకే ఈ లీకులు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థను ఒక సంస్థ కబ్జా చేసిందని ప్రతి పోస్ట్‌లో వారి వ్యక్తులను ఉంచారన్నారు ఆయన. దానిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో విద్యాసంస్థలను స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అసలు భారతదేశంలో స్వతంత్ర విద్యా వ్యవస్థ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్థం చేశారు. వైస్ ఛాన్స్‌లర్లను మెరిట్ ఆధారంగా నియమించాలని కానీ ప్రభుత్వం తమ వారని ఆ పదవుల్లో కూర్చోబెడుతోందని అన్నారు. బీజేపీ విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. బీజేపీ విద్యావ్యవస్థలోకి చొచ్చుకుపోయిందని అందుకే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు రాహుల్ గాంధీ. నోట్ల రద్దు ద్వారా ప్రధాని మోదీ ఆర్థిక వ్యవస్థను ఎలా కుప్పకూల్చారో ఇప్పుడు విద్యావ్యవస్థను అలానే చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్న పత్రలా లీకేజీకి ఎవరు బాధ్యత వహిస్తారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఒక్కో పరీక్షకు ఒక్కో నిబంధన పెడుతున్నారని.. ఇది ఏమాత్రం సమంజసం కాదని అన్నారు. లీకేజీపై విద్యార్థులు రోడ్లెక్కారని.. వెంటనే నీట్ పరీక్షను రద్దు చేయాలన్నారు రాహుల్ గాంధీ.



## తమిళనాడులో కాటేసిన కల్తీ మద్యం

### 25 మంది మృతి.. పలువురికి తీవ్ర అస్వస్థత

### మృతుల సంఖ్య మారిత పెరిగే అవకాశం

కల్లకురిచ్చి,జూన్20(ప్రజా మంటలు): తమిళనాడులో దారుణం చోటుచేసుకుంది. కల్లకురిచ్చి జిల్లాలో కల్తీ మద్యం తాగి 32 మంది మృతి చెందారు. మరో 60 మంది వరకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే అందులో మరికొందరి పరిస్థితి ఇంకా విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై సీఎం స్టాలిన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు. అంతేకాదు దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం రాత్రి కల్లకురిచి పట్టణంలో ఓ షాపు వద్ద మద్యం పాకెట్లు కొనుగోలు చేశారు కొందరు వ్యక్తులు. దాన్ని తాగిన తర్వాత వాళ్లు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ముఖ్యంగా తలనొప్పి, వాంతలు, కడుపు నొప్పి, కళ్ల మంటలు వంటి లక్షణాలు మొదలయ్యాయి. వెంటనే వారిని కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. ట్రీట్‌మెంట్ తీసుకుంటూ పలువురు మృతి చెందారు. ఈ విషయం తెలియగానే జిల్లా కలెక్టర్ అలర్టయ్యారు. సీరియస్‌గా ఉన్నవారిని పుదుచ్చేరిలోని జిప్‌మర్ మెడికల్ కాలేజీకి తరలించారు. బాధితుల రక్త నమూనాలను మిగతా 2లో..

## నిప్పుల కొలిమిలా "హజ్ యాత్ర"..

### హీట్ వేవ్ కు 1000కి పైగా మృతి - మృతుల్లో 68 మంది భారతీయులు



న్యూఢిల్లీ,జూన్20 (ప్రజా మంటలు): ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే "హజ్ యాత్ర" యాత్రికులు పిట్టల్లా రాలిపోతున్నారు. దారుణమైన వేడి కారణంగా మరణాలు సంభవిస్తున్నాయి. ఇప్పటివరకు 68 మంది భారతీయులతో పాటు కనీసం 1000 మంది వరకు వేడి కారణంగా మరణించినట్లు రిపోర్టులు తెలుపుతున్నాయి. గురువారం కొత్తగా నమోదైన మరణాల్లో ఈజిప్ట్ దేశానికి చెందిన 58 మంది ఉన్నారు. ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లిన వారిలో మరణించిన వారి సంఖ్య 1000ని దాటింది. ఈజిప్టు నుంచే ఎక్కువ మంది మరణించిన వారు ఉన్నారు. ఈ ఒక్క దేశం నుంచే 658 మంది మరణించారు. మరణించిన 630 మందిని గుర్తించాల్సి ఉంది.ఇండియా నుంచి యాత్రకు వెళ్లిన వారిలో 68 మంది మరణించినట్లు సౌదీ దౌత్యవేత్తలు చెప్పారు. వేడి కారణంగానే మరణాలు చోటు చేసుకుంటున్నట్లు సౌదీ అధికారులు వెల్లడించారు. మరణించిన వారిలో ఇండోనేషియా, ఇరాన్, సెనెగల్, ట్యునీషియా, ఇరాక్ దేశాలకు చెందిన వారు ఉన్నట్లు ధృవీకరించారు. గతేడాది 200 మందికి పైగా యాత్రికులు మరణించారు. సౌదీ అరేబియాలో ఆదివారం రోజు 2700 కంటే ఎక్కువ వడదెబ్బ కేసులు నమోదయ్యాయి. ప్రతీ ఏడాది కూడా మరణాలు చోటు చేసుకుంటున్నప్పటికీ, ఈ ఏడాది మాత్రం అనూహ్యంగా మరణాల సంఖ్య 1000ని దాటింది. హజ్ యాత్రకు కేంద్రంగా ఉన్న మక్కాలో ప్రతీ దశాబ్దం ఉష్ణోగ్రత 0.4 డిగ్రీల సెల్సియస్ పెరుగుతోంది.

## వడదెబ్బతో ఉత్తరాది ఉక్కిరిబిక్కి

### పలు రాష్ట్రాల్లో తీవ్ర వడగాలులు, ఉష్ణోగ్రతలు

### దేశవ్యాప్తంగా 110 మంది మృతి

### 40 వేల హీట్ స్ట్రోక్ కేసులు నమోదు



న్యూఢిల్లీ,జూన్20 (ప్రజా మంటలు): ఉత్తరాది రాష్ట్రాల్లో వడగాలులు, ఉష్ణోగ్రతలు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. జూన్ మాసం చివరికి వచ్చినా కూడా ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో వేడి తీవ్రత తగ్గలేదు. మార్చి నెల నుంచి ఇప్పటి వరకు దేశంలో 110 వడదెబ్బ మరణాలు నమోదైనట్లు కేంద్రం ఆరోగ్యమంత్రిత్వ శాఖ డేటా వెల్లడించింది. దీంతో పాటు వేసవిలో మొత్తం 40,272 వడదెబ్బ కేసులు నమోదయ్యాయి.అత్యధిక మరణాలు ఉత్తరప్రదేశ్ (36), ఆ తర్వాతి స్థానాల్లో బీహార్ (17), రాజస్థాన్ (16) ఉన్నాయి. ముఖ్యంగా, మే నెలాఖరు వరకు 56 మంది హీట్‌స్ట్రోక్ మరణాలు, 24,849 కేసులు మాత్రమే నమోదయ్యాయి. మరోవైపు దేశరాజధాని ఢిల్లీ పెరిగిన ఉష్ణోగ్రతలు, వేడిగాలులతో నిప్పుల కొలిమిలా ఉంది.ఇదిలా ఉంటే, కేంద్ర ఆరోగ్యమంత్రి జేపీ నడ్డా బుధవారం దేశంలో వడగాలుల పరిస్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. హీట్‌వేవ్‌పై రాష్ట్రాలకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ అతుల్ మార్గదర్శకాలు జారీ చేశారు. వడదెబ్బకు గురైన వారికి అందిచాల్సిన చికిత్స, ప్రత్యేక ఏర్పాట్ల గురించి సమీక్షించారు. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు రావొద్దని, ఎక్కువగా ద్రవాహారం తీసుకోవాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

## నీట్ అవతవకలపై మోడీ నోరు మెదపరేం


### లీకు ఆరోపణలు వస్తున్నా చర్యలు లేవా

### మోడీ ప్రభుత్వంపై మండిపడ్డ రాహుల్



న్యూఢిల్లీ,జూన్20 (ప్రజా మంటలు): నీట్ పరీక్షలో అక్రమాలు, యుజిసి-నెట్ రద్దుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మానసికంగా కుప్పకూలిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ తరహా ప్రభుత్వాన్ని నడపడానికి అష్టకష్టాలు పడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. గురువారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ మిగతా 2లో..

## ప్రజా నాడి




# ఖాళీ పోస్టులను భర్తీ చేయండి

### గ్రూప్ ఉద్యోగాల అభ్యర్థులు ధర్నా

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ ధర్నా




హైదరాబాద్, (ప్రజా మంటలు): గ్రూప్-2 ఖాళీలను 2వేలు, గ్రూప్-3 పోస్టులను 3వేలు పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గ్రూప్ ఉద్యోగాల అభ్యర్థులు, నిరుద్యోగ యువత గురువారం ధర్నా చౌక్ వద్ద భారీ నిరసనకు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా వేదిక వద్దకు చేరుకున్న నిరసనకారులు గ్రూప్-1 మెయిన్ పరీక్షకు అభ్యర్థుల ఎంపికను 1:50 నిష్పత్తిలో కాకుండా 1:100 నిష్పత్తిలో పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దం విరామం తర్వాత గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైనందున, 563 గ్రూప్-ఐ పోస్టుల భర్తీలో ప్రభుత్వం తమకు తగిన అవకాశం కల్పించాలని ఆశావహులు కోరుతున్నారు. గ్రూప్-II , III పరీక్షలను డిసెంబర్ వరకు వాయిదా వేయడం, ప్రభుత్వ , స్థానిక సంస్థల పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం కోసం మెగా డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ నోటిఫికేషన్, GO 46 ను రద్దు చేయడం , రెసిడెన్షియల్ విద్యా సంస్థల రిక్రూట్‌మెంట్‌కు ఎంపికైన అభ్యర్థులకు రిలింక్విష్‌మెంట్ ఎంపికను అందించడం. నిరుద్యోగ యువత లేవనెత్తిన ఇతర డిమాండ్లు. నల్గొండ నుంచి వచ్చిన సింధూజ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత నిరుద్యోగ యువత సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని తెలిపారు. "మేము రాహుల్ గాంధీతో లేవనెత్తిన అదే డిమాండ్లు , ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వాటిని పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ నినాదం %-% మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి %-% అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతను ఆకర్షించడానికి ఎరగా ఉపయోగించారు , ఇప్పుడు వారు తప్పిపోయారు, "అని ఆమె అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# తమిళనాడులో కాటేసిన కల్తీ మద్యం

సేకరించిన అధికారులు.. విల్లుపురం, జిప్మర్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లకు పంపించారు. అయితే మద్యంలో మిథనాల్ అనే విష పదార్థం కలిసినట్లు తేలింది. ఈ వ్యవహారంపై స్టాలిన్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ కేసును సీబీడీకి అప్పగించింది. కల్లకురిచ్చి జిల్లా కలెక్టర్, ఎస్పీలను శ్రవణ్‌కుమార్, సమైసింగ్ మీనాను అక్కడి నుంచి బదిలీ చేసింది. అయితే స్థానంలో కలెక్టర్‌గా ఎంఎస్ ప్రసాద్‌ను నియమించింది. జిల్లా ప్రొహిబిషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్‌కు చెందిన డీఎస్పీ తమిళ సెల్వన్ ఆధ్వర్యంలోని టీమ్‌ను సస్పెండ్ చేసింది స్టాలిన్ సర్కార్. ఈ ఘటన విషయం తెలియగానే మంత్రులు, ఈవీ వేలు, సుబ్రమణ్యం కల్లకురిచ్చి ఆసుపత్రిని సందర్శించారు. బాధితులతో మాట్లాడారు. అటు వైద్య అధికారులతో మాట్లాడిన మంత్రులు, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ ఘటనపై తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. కల్తీ మద్యం సేవించి ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించినట్టు ఎక్స్ వేదికగా వెల్లడించారు. మరోవైపు సీఎం స్టాలిన్ ఇవాళ కల్లకురిచ్చి ప్రాంతాన్ని సందర్శించే అవకాశముంది.

# నీట్ అవతవకలపై మోడీ నోరు మెదపరేం

విద్యా సంస్థలను కబ్జా చేయడమే పేపర్ లీకులకు ప్రధాన కారణమని ఆరోపించారు. ఆ పరిస్థితి మారనంత వరకు ప్రశ్నా పత్రాల లీకులు ఆగబోవని ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో మోడీ మౌలిక భావనను ప్రతిపక్షాలు ధ్వంసం చేశాయని, వినమ్రంగా ఉండే అటల్ బిహారీ వాజ్‌పేయి లేదా మన్మోహన్ సింగ్ వంటి ప్రధాని ఉండి ఉంటే ప్రభుత్వం మనుగడ సాగించి ఉండేదని రాహుల్ చెప్పారు. ఆసక్తికరమైన రోజులు ముందున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో తన స్పీకర్ ఉండాలన్న తాపత్రయమే తప్ప నీట్ పరీక్ష కారణంగా వేదనను అనుభవిస్తున్న లక్షలాది మంది వ్యార్థుల గురించి ప్రధాని మోడీకి ఇప్పుడు పట్టదని రాహుల్ విమర్శించారు. ప్రతిపక్షాలు కొట్టిన దెబ్బతకు కుదేలైపోవడం వల్లే ప్రధాని మోడీ మౌనాన్ని ఆశ్రయించారని, ప్రస్తుతం ఆయన అజెండా స్పీకర్ ఎంపిక మాత్రమేనని రాహుల్ ఎద్దేవా చేశారు. నీట్ గురించి ఆయనకు ఏమీ పట్టదని రాహుల్ చెప్పారు. స్పీకర్ పదవి తన పార్టీకే దక్కాలని, తన ప్రభుత్వం గ్గటెక్కాలని మాత్రమే మోడీ ఇప్పుడు ఆలోచిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మోడీ దృష్టిలో ప్రభుత్వాన్ని నడిపించడమంటే ప్రజలను భయపెట్టి వారి నోళ్లు మూయించడమని, ఇప్పుడు మోడీని చూసి ప్రజలు భయపడే పరిస్థితి లేదని రాహుల్ చెప్పారు. ఉక్రెయిన్?రష్యా యుద్ధాన్ని, ఇజ్రాయెల్? గాజా యుద్ధాన్ని ప్రధాని మోడీ ఆపారని చెప్పుకునే వారు. అయితే ఆయనకు(మోడీకి) పరీక్ష పత్రాల లీకులను ఆపడం సాధ్యం కాదా లేక ఆపడం ఇష్టం లేదా అంటూ రాహుల్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా పేపర్ లీకుల గురించి వేలాది మంది ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. వ్యాపం కుంభకోణాన్ని దేశమంతటా విస్తరించాలన్న ఆలోచన ఉన్నట్లు కనపడుతోందని బిజెపిని ఉద్దేశించి రాహుల్ ఆరోపించారు. ఏ విషయంపైన ఏకపక్ష నిర్ణయం జరగకూడదని, ఒక ప్రశ్నాపత్రానికి వర్తించే నిబంధన అన్నిటికీ వర్తించాలని ఆయన చెప్పారు. పరీక్షా పత్రాల లీకుల అంశాన్ని ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో లేవనెత్తు తాయని, తగిన చర్యలు తీసుకుని ఉన్నత ప్రమాణాలను నిలబెట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాయని ఆయన తెలిపారు.

# నీట్ పేపర్ లీకేజీ బట్టబయలు

## మాకు ముందే అందిందన్న విద్యార్థి

## 30 లక్షలకు కొనుగోలు చేసినట్లు సమాచారం

## పోలీసుల ముందు ఒప్పుకున్న అరెస్టయిన విద్యార్థి

## మరోమారు సుప్రీంలో విచారణ..అన్ని కేసులు సుప్రీంకు బదిలీ

## కేంద్రం, ఎన్‌టీఏకు నోటీసులు జారీ



న్యూఢిల్లీ,జూన్20 (ప్రజా మంటలు):
దేశంలో వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్- యూజీ ప్రవేశపరీక్ష 2024 లో అక్రమాలు జరిగినట్లు వస్తోన్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బిహార్‌లో ఈ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు సమాచారం రాగా.. కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ దీన్ని తోసిపుచ్చింది. అయితే, పేపర్ లీక్ నిజమేనని తాజాగా బయటికొచ్చింది. ముందురోజు రాత్రే నీట్ ప్రశ్నపత్రం తమకు అందిందని బిహార్‌లో అరెస్టయిన కొందరు విద్యార్థులు పోలీసుల ఎదుట అంగీకరించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై దర్యాప్తునకు బిహార్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటుచేసింది. ఇందులోభాగంగానే ఇప్పటివరకు 14 మందిని అరెస్టు చేశారు. వీరిలో బిహార్ ప్రభుత్వ విభాగంలో పనిచేసే ఓ జూనియర్ ఇంజినీర్‌తో పాటు ముగ్గురు నీట్ అభ్యర్థులు కూడా ఉన్నారు. వీరిలో ఓ అభ్యర్థి జూనియర్ ఇంజినీర్‌కు స్వయానా మేనల్లుడు కావడం గమనార్హం. రాజస్థాన్‌లోని కోటాలో నీట్‌కు ప్రిపేర్ అవుతున్న నాకు మామయ్య ఫోన్ చేశారు. పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేశానని, ఇంటికి రమ్మని పిలిచారు. నీట్ పరీక్ష మే 5 తేదీకి ఒక రోజు ముందు అంటే మే 4వ తేదీ రాత్రి నా స్నేహితులను తీసుకుని నేను మామయ్య వద్దకు వెళ్లాను. అక్కడ నాకు నీట్ ప్రశ్నపత్రం, ఆన్సర్ షీట్ ఇచ్చారు. రాత్రంతా వాటిని మేం బట్టీపట్టాం. మరుసటి రోజు పరీక్షా కేంద్రానికి వెళ్లిన తర్వాత ప్రశ్నపత్రాన్ని చూస్తే.. ముందు రోజు మామయ్య ఇచ్చిన పేపర్‌తో పూర్తిగా మ్యాచ్ అయ్యింది' అని ఆ నీట్ అభ్యర్థి పోలీసులకు వెల్లడించాడు. ఇదే విషయాన్ని లిఖిత పూర్వకంగా రాసిచ్చాడు. దీంతో నీట్ అక్రమాల వ్యవహారం మరింత తీవ్రమైంది. మరోవైపు, నీట్ పరీక్షలో అవకతవకలపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై పలు హైకోర్టుల్లో జరుగుతున్న విచారణలపై అత్యున్నత న్యాయస్థానం స్టే విధించింది. అన్ని పిటిషన్లను సుప్రీంకు బదిలీ చేయాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ కోరడంతో ధర్మాసనం ఈ ఉత్తర్వులిచ్చింది. ఇదే సమయంలో నీట్ యూజీ 2024 పరీక్ష రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని కేంద్రం, ఎన్‌టీఏకు నోటీసులు జారీ చేసింది. అయితే నీట్ కౌన్సెలింగ్ ప్రక్రియను ఆపేది లేదని న్యాయస్థానం పునరుద్ఘాటించింది. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై నివేదిక ఇవ్వాలని బిహార్ ఆర్థిక నేరాల దర్యాప్తు విభాగాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఆ రాష్ట్రంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో బుధవారం కేంద్రం ఈ ఆదేశాలిచ్చింది. ప్రశ్న పత్రం లీకేజీతోపాటు మరిన్ని అక్రమాలు జరిగాయనే ఆరోపణలొచ్చాయి.



# రావి ఆకు మీద యోగాసనాలు వేసిన గాలిపెల్లి చోళేశ్వర్

గొల్లపల్లి జూన్ 20 (ప్రజామంటలు):
అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ప్రముఖ లీఫ్ ఆర్టిస్ట్,మైక్రో ఆర్టిస్ట్ ,కవి, రచయిత గాలిపెల్లి చోళేశ్వర్ చారి యోగా దినోత్సవ సందర్భంగా రావి ఆకు మీద పది యోగాసనాలను ఎంతో ఆకర్షణీయంగా చిత్రీకరించారు. యోగ అనేది మానవుని యొక్క జీవనశైలిలో ఎంతో ముఖ్యమైనదని మానవుల ఆరోగ్యం పెంపొందించడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని మార్చి పతాంజలి మనకు అందించారు యోగా ద్వారా శరీరం ఎంత ఉత్తేజంగా ఉంటూ రోగాలను తగ్గిస్తుంది ,కనుక అందరూ పాటించాలని మానవాళికి యోగాన్ని పరిచయం చేసింది. భారతీయ సంస్కృతి ఈ రోజున పురస్కరించుకొని అంతర్జాతీయ స్థాయిలో యోగా దినోత్సవం జరుపుకుంటారు. ఐక్యరాజ్యసమితి కూడా గుర్తించిన అత్యున్నతమైనటువంటి ఆరోగ్య సూత్రం యోగ. దేశ విదేశాల్లో ఉన్న అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు ఈ చిత్రం ద్వారా చారి తెలిపారు. చారి వేములవాడలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో ఆర్టి టీచర్గా పని చేస్తున్నారు. 2024 గాను ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్నారు. ఎన్నో వరల్డ్ రికార్డ్స్ ని సొంతం చేసుకున్నారు విశ్వకర్మ లెజెండరీ అవార్డును అందుకున్నారు. ఈ ఆర్ట్ ను చూసిన ఉపాధ్యాయులు యోగా ప్రేమికులు చారిని అభినందించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



మల్లాపూర్ జూన్ 20 (ప్రజామంటలు):
మల్లాపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఆవిష్కరించడం ఆదృష్టంగా భావిస్తున్నానన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త, స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రాలో కలపొద్దని వ్యతిరేకించిన మహానీయుడు దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపుజీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిది కొనియాడారు. అనంతరం మల్లాపూర్ మండల పద్మశాలి అధ్యక్షులు అయ్యోరి దశరథం మాట్లాడుతూ నేను పద్మశాలి అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించడం నాకు ఎతో అదృష్టంగా భావిస్తానని నిస్వార్థత నిబద్ధత కలిగిన మహనీయుని వ్యక్తి విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. అనంతరం విగ్రహ దాత పద్మశాలి జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ ,ఎమ్మెల్యే సంజయ్ నీ పద్మశాలి అధ్యక్షులు సిరిపురం రవీందర్ చేనేత వస్త్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ సరోజన ఆదిరెడ్డి, ఎంపీటీసీ ఆకుతోట రాజేష్, మరిపెల్లి మల్లయ్య సత్తెమ్మ, పద్మశాలి జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, సాంబార్ ప్రభాకర్, రాపెల్లి సురేష్, మల్లాపూర్ మండల పద్మశాలి అధ్యక్షులు అయోరి దశరథం, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు చాట్ల గణేష్, గుంటుక విష్ణు, మల్లాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సిరిపురం రవీందర్, రుద్ర లక్ష్మీరాజం, సాంబార్ శంకర్, గడ్డం మధు, మండల పద్మశాలి ప్రచార కార్యదర్శి మోర సతీష్, గొల్లవత్తిని విజయ్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పోతు గోపి, మల్లాపూర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సిరిపురం వినోద్ కుమార్, మండల పద్మశాలి సంఘ సభ్యులు, యువజన సంఘం సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# భీంరాజ్ పల్లి లో ఘనంగా పోచమ్మ బోనాలు

గొల్లపల్లి జూన్ 20 (ప్రజామంటలు):



మండలంలోని భీంరాజ్ పల్లి గ్రామంలో గ్రామ దేవత పోచమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామంలో ప్రతి ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని ముందుగా మహిళలు ఆలయానికి బయలుదేరారు. దారిలో ఉన్న బొడ్రాయి, సారగమ్మ,మహాలక్ష్మి, పెద్దమ్మ, మైసమ్మ దేవతలకు టెంకాయలు కొట్టారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుళ్ళు, యువకుల కేరింతల మధ్య బోనాల ఊరేగింపు నిర్వహించారు నిర్వహించారు. అనంతరం యాటలు బలిచ్చారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేల చూడాలని గ్రామ దేవతలను కొలుచుకుంటూ బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొమ్మెన కుమార్, మాజీ సర్పంచ్ సుజాత, ఉపసర్పంచ్ దూసరవి, నాయకులు కంది స్వామి, సింగారపు లచ్చయ్య, బొమ్మన వెంకటేశం, రేవెల్ల సత్తయ్య,కంది సత్యనారాయణ, సింగారపు మహేష్, పొట్ట తిరుపతి, సామల జనార్ధన్, రేవెల్లి రాయలింగు, కంది సత్తయ్య,తక్కల్ల గజేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థి విద్యార్థినీలకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండ జూన్ 20 (ప్రజామంటలు):
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హాసన్ పర్తి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలను ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థి విద్యార్థినీలకు పుస్తకాలు మరియు వస్తువులను పంపిణీ చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కే ఆర్ నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. రెసిడెన్షియల్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత స్థాయికి వెళుతున్నారు ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా మంచి విద్యను బోధించడం జరుగుతుంది. ఉచితంగా అందిస్తున్న విద్యను అభ్యసించి పై స్థాయికి వెళ్ళాలని కోరారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారు కూడా భాగస్వాములు అవ్వాలని కోరారు. పాఠశాలకు ఎమ్మెల్యే విచ్చేయడంతో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కలిసి ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమాదేవి, ఉపాధ్యాయులు మరియు ఏపీపీ చైర్మన్ రజిత, స్థానిక డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ప్రజా ప్రతినిధులు డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ జొరిక పూలమ్మ, ఆనంద్, గొర్రె కిరణ్, గారు గుడి చైర్మన్ వెంకట స్వామి గారు డివిజన్ మరియు హసన్పర్తి మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, పాఠశాల విద్యార్థి విద్యార్థినీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతిపై కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీరాజ్ అధికారి లకు ఫైనల్ రిపోర్ట్ సబ్మిట్ చేసిన కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్

మేడిపల్లి జూన్ 20 (ప్రజామంటలు):
కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (పౌర మరియు మానవ హక్కుల సంస్థ) ఆధ్వర్యంలో ఆర్టిఐ ఆర్ట్ 2005 చట్టం ప్రకారం కొన్ని రోజుల క్రితం జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి సంబంధించిన గ్రామ పంచాయతీ రికార్డ్స్ మొత్తము తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీ చేసే ప్రక్రియలో గ్రామపంచాయతీలో చాలా అవినీతి జరిగిందని, దాదాపు 70 లక్షల పైన గ్రామపంచాయతీ నిధులు అవకాతవకలు జరిగినట్టుగా సిసిఆర్ సంస్థ గుర్తించింది , సీసీఆర్ అడిగిన రికార్డ్స్ చాలా వరకు అందుబాటులో లేవన్నారు ఉన్న రికార్డ్స్ కూడా కరెక్ట్ గా లేవు అన్ని తప్పులు తడకలుగా ఉన్నాయి పబ్లిక్ రికార్డు యాక్ట్ 1993 ప్రకారము నిర్వహించలేదు సిసిఆర్ సంస్థ నిర్వహించిన తనిఖీల్లో లభించిన ఆధారాలతో నిన్న డిస్టిక్ కలెక్టర్ గారికి మరియు జిల్లా పంచాయతీ శాఖ అధికారి గారికి ఫైనల్ రిపోర్ట్ తయారుచేసి అందించడం జరిగింది. అలాగే పై అధికారులు కూడా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్న రికార్డ్స్ అన్ని పునః పరిశీలన చేసి దుర్వినియోగం కాబడ్డ ప్రజాధనాన్ని రికవరీ చేసి



ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని క్రమశిక్షణ లేకుండా వారికి ఇష్టం వచ్చినట్టు వ్యవహరించిన గ్రామపంచాయతీ సిబ్బందిని చట్ట ప్రకారం చర్యలు తీసుకోగలరని కోరడమైనది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ మల్లేష్ రీజినల్ కో ఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ అవినీతి రహిత అలసత్వం లేని సమాజం కోసం సిసిఆర్ సంస్థ పోరాడుతుందని. ప్రజలందరూ సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోవాలని అలాగే అవినీతి అంతం సిసిఆర్ పంతం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, జక్కుల మల్లేష్, నరేష్, అంకం భూమయ్య, గంగాధర్, చిరంజీవి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ సభ్యురాలికి అభినందనల వెల్లువ



గుంతకల్ జూన్ 20 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనగంది విజయలక్ష్మి కి "గవర్నమెంట్ ఆఫ్ ఇండియా" "ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ మెంబర్" గా నామినేటెడ్ పోస్ట్ వచ్చిన సందర్భంగా పట్టణ శాఖ తరపున వారికి శాలువాతో సత్కరించి శ్రీరాముడి చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్ పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కార్యదర్శి సతీష్, రామాంజనేయులు, దేవేంద్రప్ప బజరంగ్ దళ్ రాష్ట్ర నాయకులు కసాపురం రవి, జయ చరణ్ జయచరణ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేట్ స్కూళ్ల విద్యా వ్యాపారం

## పిల్లల చదువు భారం తడిసి మోపెడు

నిజామాబాద్,జూన్20 (ప్రజా మంటలు):

ప్రైవేటు పాఠశాలల తీరుపై విద్యాశాఖ అధికారుల్లో పూర్తిగా నిర్లక్ష్యం కనిపిస్తోంది. కనీస వసతులు కరవైనా పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఫీజుల విషయంలో ఇప్పటికే విద్యార్థి సంఘాలు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. వాటి నియంత్రణ దిశగా కనీస చర్యలకు చేపట్టలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బడి ఆవరణలో ఎట్టిపరిస్థితుల్లో విద్యను వ్యాపారం చేసేలా పుస్తకాలు, ఏకరూప దుస్తులను విక్రయించవద్దనే నిబంధనను ఉల్లంఘిస్తున్నా..చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అనుమతులు సహా ఇతర వ్యవహారాల్లోనూ పర్యవేక్షణ కొనసాగించడం లేదు. కమిషన్లతో వ్యాపారం .. కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆయా పుస్తక విక్రయ దుకాణాలతో ముందస్తు ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్నాయి. కొన్ని ప్రైవేటు బడుల్లో ఫీజులుం కొనసాగుతోంది. వసతులు, సౌకర్యాలు ఎలా ఉన్నా నాణ్యమైన విద్య ముసుగులో అక్రమార్జనకు కొన్ని పాఠశాలలు తెరతీస్తున్నాయి. బడుల్లో పుస్తకాలు, ఏకరూప దుస్తులను విక్రయించవద్దని.. ప్రభుత్వం, న్యాయస్థానం ఆదేశించినా జిల్లాలో ఆ వ్యవహారం బాహాటంగానే సాగుతోంది. కాసుల కక్కుర్తితో బడిలో వ్యాపారం నడుస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వారు చెప్పిన ఫీజును కాదనలేక.. పుస్తకాలను మరో చోట కొనలేక నానాతంటాలు పడుతున్నారు. ఎల్‌కేజీ విద్యార్థి పుస్తకాలకే రెండువేల వరకు ఖర్చవుతోంది. ఇక కెజీ పెరిగిన కొద్దీ రకరకాల పుస్తకాలు కావాలంటే జేబు గుల్లకాక తప్పడంలేదు. వీటికితోడుగా రాత కోసం మరో 10 నోటు పుస్తకాలను కొనాల్సిందే. బడికి బస్సులోనే పంపాలి. ఇందుకోసం నెలకు రవాణా రుసుం కట్టాలి. పుస్తకాలకు డ్రెస్‌లకు మరో రెండు వేలు, బెల్టు, బ్యాగు, బూట్లు ఇతర నోటు పుస్తకాలకు మరో మూడువేలు వసూల చేస్తున్నారు. పిల్లలుఫలానా షాపులోనే ఇవన్నీ కొనే విధంగా రహస్య ఒప్పందాలు కొందరు కుదుర్చుకున్నట్లు సమాచారం. పుస్తక దుకాణాల వారే అధికంగా అన్ని పాఠశాలలతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఒక్కో పాఠశాల నుంచి సుమారు 400 నుంచి 1200 మంది పిల్లలు ఉంటున్నారు. ఇలా వారి సంఖ్యను బట్టి బడులకు కమీషన్ అందిస్తున్నట్లు తెలుస్తోంది. పిల్లలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలన్నీ అక్కడే కొనాలే నిబంధనను పెడుతున్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వారి చెప్పిన ధరలకే తీసుకోవాల్సి వస్తోంది. ఇలా జిల్లా వ్యాప్తంగా కొన్ని విద్యాసంస్థలు కోట్ల రూపాయల్లో లావాదేవీలు చేస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఒక్కో బడిలో ఒక్కో విధమైన ధరల్ని నిర్ణయించారు. తరగతుల వారీగా పాఠ్యపుస్తకాలతోపాటుగా నోటు పుస్తకాలను అమ్ముతున్నారు. ఏ ఒక్కటి తీసుకోకున్నా ఒప్పుకోవడం లేదు. సట్టణంలో ఒకటి రెండు బడులకు మినహాయిస్తే ఏ ఒక్క చోట విద్యార్థులు ఆడుకునేందుకు మైదానాలు లేవు. పైగా విద్యార్థులకు క్రీడల కోసం కొన్ని చోట్ల ప్రత్యేక ఫీజు వసూలు చేస్తున్నారు. మైదానం సంగతేంటని.. తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారంలో ఒక రోజు పట్టణశివారులో ఉన్న మైదానానికి పిల్లలను బస్సులో తీసుకెళ్తామనే సమాధానాలు వినిపిస్తున్నాయి.

# మిర్చితో నష్టం..పత్తితో కలసి వచ్చేనా?

## మరోమారు పత్తివైపు రైతుల మొగ్గు



ఆదిలాబాద్,జూన్20 (ప్రజా మంటలు):

మిరప పంట సాగు చేసినా అందుకు తగ్గట్లు మార్కెట్ సౌకర్యం లేకపోవడం, రోజురోజుకు ధర తగ్గడం వల్ల మిరప పంట సాగుచేసిన రైతులకు శాపంగా మారింది. పత్తి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ప్రభుత్వం సూచించిన మేరకు అన్నదాతలు పంట మార్పిడికి శ్రీకారం చుట్టారు. దీనికితోడు జిల్లాలో మిరప పంటకు అనువైన నేలలు ఉండటంతో ఎక్కువ మంది రైతులు పత్తికి బదులు మిరప వైపు మొగ్గుచూపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పత్తి, వరి పంటల తర్వాత మూడో పంటగా మిరప సాగు చేయడం విశేషం. అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి.. అన్న చందంగా మారింది మిర్చి రైతుల పరిస్థితి. ప్రభుత్వాల అసమర్థత కారణంగా ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడారు. కనీసం పండించిన పంటను అమ్ముదామంటే మార్కెట్లో కొనేవారు కరవయ్యారు. దిక్కుతోచక పంటను కొందరు స్వయాన తగులబెట్టి తమ కడుపు మంటను వెళ్లగక్కారు. మరికొందరు కూలీ కూడా వెళ్లదని పంటను చేలల్లోనే వదిలేసారు. చేసేది లేక నిస్సహాయంగా ఆగ్రహాన్ని, ఆవేదనను తమలోనే అణచివేసుకున్నారు. దీంతో ప్రస్తుతం మళ్లీ మిర్చివేయాలంటేనే భయపడుతున్నారు. దీంతో మరోమారుపత్తి వేసేందుకు రైతులు సమాయత్తం అయ్యారు. పంటను మార్కెట్‌కు తరలిస్తే ఖర్చులు కూడా వెళ్లక మిరప రైతు కుదేలు అయ్యారు. మొదట తీసిన పంటే పూర్తి స్థాయిలో అమ్మకపోగా.. కనీసం మరో రెండు దఫాలుగా తీయాల్సిన పంట చేలోనే ఉండిపోయింది. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నా.. అందుకు తగ్గట్లు ధర లేకపోవడం మిరప రైతులను కుదేలు అయ్యేలా చేసింది. స్థానికంగా మిరప పంటను కొనుగోలు చేసేందుకు మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో జిల్లా రైతులు పక్క రాష్ట్రంలోని నాగ్‌పూర్ మార్కెట్‌పై ఆధారపడ్డారు. గతేడాది పలికిన ధరే ఈసారి పలుకుతుందని.. కష్టాలు తీరుతాయని కౌలుకు తీసుకొని కొందరు పంట సాగు చేశారు. మిర్చి ద్వారా నష్టపోయిన రైతులు ఇప్పుడు పత్తి ద్వారా అదృష్టం పరీక్షించుకోబోతున్నారు.

# మత్తడివాగును ఆధునీకరించాలి

## ఆయకట్టు రైతుల వినతి

ఆదిలాబాద్,జూన్20 (ప్రజా మంటలు):

జిల్లాలోని తాంసి మండలం వడ్డాడి సమీపంలో నిర్మించిన మత్తడివాగు ప్రాజెక్టు కుడికాలువ నిర్మాణంతో 1200 ఎకరాలకు సాగునీరు అందనుంది. దీనిని పూర్తిస్తాయిలోకి అందుబాటులోకి తీసుకుని వస్తే రైతులకు మేలు జరుగనుంది. జిల్లాలోని తాంసి, ఆదిలాబాద్, జైనథ్ మండలాల రైతుల భూములకు సాగునీరు అందించేందుకు తాంసి మండలం వడ్డాడిలో 2004లో మత్తడివాగు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2008 ఆగస్టులో ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యాయి. ఈ కాలువ ద్వారా వడ్డాడి, కప్పర్ల, బండలనాగాపూర్, జామిడి, చాందా–టి. సిర్సన్న, భోరజ్, సావర్‌గాం, తరోడ, మల్లాపూర్ భీంసరి, జందాపూర్ గ్రామాల్లోని 8500 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా పనులు చేపట్టారు. ప్రాజెక్టు కుడికాలువ నిర్మాణంతో 1200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. రైతులు పంటలు సాగుచేసే ప్రతి ఎకరానికి సాగునీరు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ప్రాజెక్టుల ఆధునీకీకరణతో ఆయకట్టు భూములు సస్యశ్యామలంగా మారను న్నాయని రైతులు అంటున్నారు. రైతులు రెండు పంటలు సాగుచేసుకునే అవకాశాలుండడంతో ప్రభుత్వం ఈ కాలువ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.ఈ కాలువ నిర్మాణంతో తాంసి మండలం హస్నాపూర్, పొన్నారి, తలమడుగు మండలం ఖోడద్ గ్రామాలకు చెందిన రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

# సుద్ద తరలింపులో రాయల్టీకి ఎగనామం?

## ఆదాయం కోల్పోతున్న సర్కార్

వికారాబాద్,జూన్20 (ప్రజా మంటలు):

సుద్దకు చాలామంది యజమానులు రాయల్టీ చెల్లించకుండా పరిశ్రమలకు తరలిస్తున్నారు. ఇలా చేయడంతో గనుల శాఖకు సమకూరాల్సిన ఆదాయం రాకుండా పోతోంది. ఇంత జరుగుతున్నా అధికారులు వేగంగా స్పందించడంలేదు. లీజు గడువు ఇంకా ఉండటంతో తమ గనులకు పక్కనే ఉన్న భూముల్లో తవ్వేస్తున్నారు. చిన్నతరహా ఖనిజాల పరిధిలోకి వచ్చే సుద్ద అక్రమ రవాణా తవ్వకాలు, రవాణా జిల్లాలో యథేచ్ఛగా సాగిపోతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలోని గనుల నుంచి సుద్ద బయటికి వస్తోంది. అదేస్థాయిలో హైదరాబాద్, వికారాబాద్, మర్పల్లి, ఒగులాపూర్ గ్రామాల సమీపంలోని పరిశ్రమల తోపాటు కర్ణాటక, మహరాష్ట్రలోని పరిశ్రమలకు తరలుతోంది. ముఖ్యంగా మలేషియా, సింగపూర్ లకు తరలివెళ్లే సుద్దను చమురును శుద్ధి చేసేందుకు వాడుతున్నారు. ముఖ సౌందర్య వినియోగానికి సంబంధించిన ఉత్పత్తులు, ఎరువుల తయారీకి సైతం ఉపయోగపడుతుంది. దేశీయంగా మహరాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో ఎరువుల తయారీలో వినియోగిస్తున్నారు. వికారాబాద్ జిల్లాలోని పెద్దేముల్ మండలం మారెపల్లి, ఇందోల్, ఒగులాపూర్, రుద్రారం, గోపాల్‌పూర్, తింసాన్‌పల్లి, మోమిన్‌పేట మండలం టేకులపల్లి, ధారూర్ మండలం జైదుపల్లి, మర్పల్లి మండలం కోట్‌మర్పల్లి గ్రామాల సమీపాల్లో లీజులు పొందిన సుద్దగనులు వందకు పైగా ఉన్నాయి. ఒక్కో గని విస్తీర్ణం ఎకరం నుంచి అయిదు ఎకరాల వరకు ఉంది. లీజు కాల పరిమితి పదేళ్లకు పైబడి ఉంటుంది. కూలీలు తవ్వకాలు జరిపితే గనుల్లోంచి ముడిసరకు నామమాత్రం గానే బయటికి వస్తుంది. ఇది తమకు గిట్టుబాటు కాదంటూ ఏకంగా జేసీబీలను వినియోగి న్నారు. ప్రతిరోజూ వందల కొద్ది టన్నులను వెలికి తీస్తున్నారు. పదేళ్లలో వెలికి తీయాల్సిన సుద్దను కేవలం నెలల పరిధిలోనే పూర్తి చేస్తున్నారు. పగటివేళ గనుల్లోంచి జేసీబీలను వినియోగించి ముడిసుద్దను వెలికి తీస్తున్నారు. టిప్పర్లు, లారీల్లో నింపి సమీప వ్యవసాయ పొలాల్లో భారీగా నిలువ చేస్తున్నారు. పరిశ్రమల నుంచి వచ్చిన ఆర్డర్లను అనుగుణంగా రాత్రివేళల్లో లారీల్లో నింపి తరలిస్తున్నారు. ప్రతిరోజు డిమాండ్‌ను బట్టి వందల కొద్ది లారీల్లో సుద్ద తరలిపోతోంది. సుద్ద ఖనిజం తరలింపుతో అక్రమ రవాణా విషయంలో విమర్శలు వెల్లు వెత్తడంతో అధికారులు స్పందించారు. అడపాదడపా దాడులుచేసి ఎలాంటి పత్రాలు లేకుండా సరకును తరలిస్తున్న లారీలను జప్తు చేసి జరిమానా విధించారు.

# అస్తవ్యస్థంగా డ్రైనేజీ వ్యవస్థ

## పట్టణాల్లో మారని పరిస్థితులు

నిజామాబాద్,జూన్20 (ప్రజా మంటలు):

దశాబ్దాల కాలంగా మున్సిపల్ పట్టణాలకు డ్రైనేజీలకు వెచ్చిస్తున్న నిధులు నిష్ఫలం అవుతున్నాయి. నిధులు ఖర్చు అవుతున్నా మురుగు నీటికి పరిష్కారం లభించడం లేదు. ఇలా పెద్ద నగరాల్లో సైతం డ్రైనేజీ అవ్యవస్థను చూస్తే ఈ అనుమానాలు కలగకమానవు. దశాబ్ద కాలంలో సుమారుగా కోట్ల వరకు వ్యయం చేసి ఉంటారని అంచనా. ఏటా బల్దియాకు విడుదలయ్యే నిధుల్లో మొదటి ప్రాథమ్యంగా డ్రైనేజీలకే కేటాయిస్తుంటారు. ఇన్ని నిధులు కేటాయించినా ప్రణాళిక లేని నిర్మాణాలతో నిధులు నిష్ప్రయోజనంగా మారుతున్నాయి. అసంపూర్తి డ్రైనేజీలు, నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో మురుగు గుంతలు అభివృద్ధిని వెక్కిరిస్తుంటాయి. ఏటా కోట్ల నిధులు ఖర్చుచేస్తున్నా ఏ కాలనీకి మురుగు నుంచి విముక్తి దక్కడంలేదు. కాలువల నిర్మాణం చేపట్టే సమయంలో నిర్దేశిత ప్రమాణాలు పాటించక పోవడం, నాణ్యతకు తిలోదకాలివ్వడంతో మురుగు నీటి పారుదల వ్యవస్థ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. పాత కాలువల స్థానంలో కొత్తవి వేస్తున్నా పైపులు వేయకుండా మళ్లీ ఓపెన్ డ్రైనేజీ కొనసాగిస్తున్నారు. నిజామాబాద్‌లో కూడా అలాగే చేస్తున్నారు. దీంతో మళ్లీ చెత్తాచెదారం నిండడం మినహా ప్రయోజనం ఉండదు. ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం, ప్రణాళిక, ప్రణాళికేతర, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక పద్దుల కింద వచ్చిన నిధులతో వీటి నిర్మాణాలు చేపట్టారు. ఈ ఒక్క ఏడాదిలోనే పెద్ద మొత్తంలో ఖర్చు చేశారు. అంతకుముందు వివిధ పథకాల్లో వచ్చిన నిధులు ఈ పనులకే వెచ్చించారు. ఇళ్ల నిర్మాణ అనుమతుల్లో బెటర్‌మెంట్, డెవలప్‌మెంట్ పేరిట రుసుములు వసూలు చేస్తారు. ఇందుకు తగ్గట్లుగానే మురుగు కాలువలు, రహదారులు, తాగు నీటి సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. లేఅవుట్ లేకుండా రోజుకో కాలనీ పుట్టుకొస్తున్న తరుణంలో భగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పెద్ద సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో వచ్చిన నిధులతో నిర్మిస్తున్న డ్రైనేజీలు ప్రణాళికా బద్ధంగా ఉండటంలేదు. వచ్చిన నిధులతో డ్రైనేజీలు నిర్మించామా లేదా అన్నదే ప్రధానంగా మారింది. నిధుల రాకను బట్టి ఒక్కో వీధికి ఒక్కోసారి ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రమాణాలు పాటించకుండా నిర్మిస్తున్న కాలువలు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండటం లేదు. నిధులు బురదలో పోసినట్లవుతుంది. పట్టణానికి మురుగు సమస్య తీరడం లేదు.

# నిర్వీర్యం అవుతున్న ప్రభుత్వరంగం

ఏలూరు,జూన్20(ప్రజా మంటలు):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల ప్రభుత్వరంగం నిర్వీర్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి బిసి, మైనార్టీలకు ప్రయివేటురంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, ఢిల్లీ తరహాలో కార్పొరేట్ కాలేజీల్లో, స్కూళ్లలో ఫీజుల నియంత్రణ ఉండాలని డిమాండ్ చేశారు. సహజ వాయువుల వెలికితీతతో సారవంతమైన భూములు నాశనం కావడమే కాకుండా పర్యా వరణానికి పెనుముప్పు వాటిల్లుతుందన్నారు. జిల్లాలోని అందలూరు, కృష్ణా జిల్లా మోదుగుమూడి, కొమరళ్లపూడి తీరప్రాంతాల ప్రజలు భయాందోళన చెందుతున్నారన్నారు. దీనివల్ల ఉత్పన్నమయ్యే మిథేన్ భూతాపాన్ని పెంచుతుందని, అణుధార్మిక రాడన్ వాయువు వెలువడి వాయుకాలుష్యం ఏర్పడుతుందని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారని తెలిపారు.

# ప్రత్యామ్నాయ ఉపాధిలో బీడి కార్మికులు

## ఇతరవృత్తుల్లో స్థిరపడుతున్న మహిళలు

నిర్మల్,జూన్20 (ప్రజా మంటలు):

ప్రస్తుతం మారిన పరిస్థితుల కారణంగా జిల్లాలో బీడీ పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోంది. రోజురోజుకూ బీడీ పరిశ్రమ బలహీన పడుతుండటం కార్మికులకు శాపంగా మారుతోంది. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు చేస్తున్న ప్రచారాలు, సిగరెటc వినియోగ ప్రాబల్యం పెరగడం లాంటి అంశాలన్నీ బీడీ పరిశ్రమను దెబ్బతీస్తూ వస్తున్నాయి. వేలాది మంది బీడీ కార్మికులకు ఉపాధిపై భరోసా రోజురోజుకూ కరవవుతున్న క్రమంలో తప్పుకుంటు న్నారు. పొగాకు దుష్ఫలితాలపై సమాజంలో అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం లక్షలాది మంది బీడీ కార్మికుల జీవనాన్ని ప్రభావితం చేస్తోంది. కారణం.. బీడీ పరిశ్రమ కేంద్రీకృతమైన ఈ ప్రాంతంలో ప్రత్యామ్నాయ ఉపాధి కరవైంది. బీడీ వినియోగం తగ్గిపోవడంతో ఈ పరిశ్రమ యజమానులు ఉత్పత్తిని తగ్గిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో బీడీకి డిమాండ్ వారిపై ఆధారపడి జీవిస్తున్న వారందరికీ స్వయం ఉపాధిపై, వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి తాత్కాలిక ఉద్యోగులుగా తీసుకోనున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇదే వృత్తిని నమ్ముకొని వీరంతా జీవనం సాగిస్తున్నారు. బీడీ పరిశ్రమ సంక్షోభంలో నెట్టుకొస్తున్న తరుణంలో ప్రభుత్వం వీరికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో బతుకులు బాగుపడనున్నాయి. నిర్మల్ జిల్లాలో ఉన్న 60 వేల మంది కార్మికులతో పాటు వారిపై ఆధార పడుతున్న దాదాపు మరో 1.50 లక్షల మందికి ఉంటారని కార్మికశాఖ అధికారులు అంచనా వేశారు. ఉద్యానవనం (పండ్లు, పూలు, కూరగాయల సాగు), కోళ్ల పరిశ్రమ, గేదెలు, గొర్రెల పెంపకం, కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ, చేతి వృత్తులు, అగర్‌బత్తుల తయారీ, పాపడ్, పచ్చళ్ల తయారీపై ఆసక్తి చూపుతున్నారు. వీటితో పాటు వివిధశాఖల్లో దినసరి ఉద్యోగాలుగా పనులు చేసేందుకు కూడా శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో టైలరింగ్, బ్యూటీషియన్, బ్యాంకింగ్,ఞ÷నాన్స్, బీమా ఏజెంట్లు, ఆసుపత్రుల్లో సేవలు, మెడికల్ ల్యాబ్ టెక్నిషీయన్స్, పశువైద్య సేవలపై శిక్షణ ఇవ్వనున్నారు. బీడీ కంపెనీలు ఎప్పుడు మూతపడుతున్నాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. బీడీలు చుట్టుడమే జీవనాధారంగా ఉన్న అనేక కుటుంబాల భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుంది. స్వయం ఉపాధి పొందేందుకు రుణ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది.

# జోరుగా మంచినీటి వ్యాపారం

## నిబంధనలు పాటించని ప్లాంట్లు

సిరిసిల్ల,జూన్20 (ప్రజా మంటలు):



నీటిశుద్ధి కేంద్రాల ఏర్పాటులో నిర్వాహకులు నిబంధనలు పాటించడం లేదు. ఇళ్ల సమీపంలోనే గొట్టపుబావులను తవ్విస్తూ అనుమతులు లేకుండానే కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే వందలాది నీటిశుద్ధికేంద్రాలు ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వ్యక్తి పర్యవేక్షణలో వివిధ రసాయనాలను కలిపి నీటిని శుద్ధి చేయాల్సి ఉండగా అవేమీ పట్టించుకోవడం లేదు. ఫలితంగా నీటిలో ఉండే ఖనిజలవణాలు, పోషకాలు పూర్తిగా తొలగిపోతున్నాయి. ఇలాంటి నీరు తాగడంతో కొద్ది రోజులకే ఎముకలు, కీళ్ళ సంబంధిత వ్యాధులు సోకుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల జిల్లాలో తాగునీటికి తీవ్ర ఎద్దడి నెలకొనడంతో కరవులోనూ కొందరు వ్యాపారులు శుద్ధజలం పేరిట సొమ్ముచేసుకున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా నీటిదందా కొనసాగుతోంది. ఈ నీటిని తాగిన ప్రజల ఆరోగ్యం మెరుగుపడకపోగా మరింత క్షీణించే పరిస్థితి నెలకొంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలో వినియోగం ఎక్కువగా ఉండటంతో పాటు శుభకార్యాలు ఎక్కువగా జరిగే ప్రస్తుత వేసవిలో సాంకేతికకు తిలోదకాలు ఇస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కొందరు చల్లని నీటి పేరుతో మరింతగా సొమ్ముచేసుకుంటున్నారు. చల్లని నీటి క్యాన్‌కు రూ.20నుంచి రూ.40వరకు వసూలు చేస్తున్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే సంబంధిత పురపాలక, నగరపాలక సంస్థలతోపాటు గ్రామ పంచాయతీ, వాణిజ్య పన్నులు, రెవెన్యూ, ఆహార నియంత్రణశాఖ, భూగర్భజలవనరుల శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలి. చాలామంది నిర్వాహకులు పన్నులను ఎగ్గొట్టడంతో ప్రభుత్వ ఖజానాకు చిల్లు పడుతుంది.

# కమ్యూనిస్టులకు కాలం చెల్లింది: బిజెపి

మహబూబ్‌నగర్,జూన్20(ప్రజా మంటలు):

ఎకాంగ్రెస్, కమ్యూనిస్టులు తమ మౌలిక సిద్ధాంతాలు వదిలేసి రాజకీయం చేస్తున్నారని జాతీయ బిసి కమిషన్ సభ్యుడు, బిజెపినేత ఆచారి ఆరోపించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోయిందని, కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీ ఎదుగుతోందని చెప్పారు. రైతుల రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు బీజేపీ ప్రత్యేక ఉద్యమం చేపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థిక సాయం అందించి ఆదుకుంటోందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సాయం అందించటంతో పాటు గ్రామీణ వ్యవస్థలో సమూలు మార్పులు తెచ్చేందుకు పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

# సంక్షోభంలో వ్యవసాయ రంగం


## కౌలు రైతులను ముంచుతున్న విధానాలు

ఏలూరు,జూన్20(ప్రజా మంటలు):

దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని కౌలు రైతు సంఘ నేతలు అన్నారు. బడా కంపెనీలకు లాభం చేకూర్చేందుకు వ్యవసాయ భూములు లాక్కుని రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 కౌలు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక భద్రత పథకాలు అమలు చేయాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని రక్షించుకునేందుకు రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో భూతాపం పెరిగిపోయి వాతావరణ సమతుల్యం దెబ్బతిన్నదన్నారు. వ్యవసాయరంగంపై అధ్యయనం చేసేందుకు 52 కమిషన్లు వేశారని, ఒక్క కమిటీ సిఫారసు కూడా అమలు చేయలేదని తెలిపారు. ఆర్థిక సంస్కరణల కారణంగా దేశంలో వ్యవసాయ రంగం కుదేలైందన్నారు. స్వదేశంలో ఉత్పత్తి అవుతున్న వస్తువులను కూడా దిగుమతి చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దీంతో దేశంలోనూ, రాష్ట్రంలోనూ కుటీర పరిశ్రమలు దెబ్బతిన్నాయని వివరించారు. చంద్రబాబు హయాంలో నీటి తీరువా వసూలు చేసే పద్ధతి ప్రవేశపెట్టారని అన్నారు. తెలిపారు. విద్యుత్ ఛార్జీలు వసూలు చేయడం, మార్కెట్ నియంత్రణ లేకపోవడం వంటివి ఆయన హయాంలోనే చోటు చేసుకున్నాయన్నారు.

# ఆరోగ్య ప్రక్రియ మన యోగా !

మానవుల ఆరోగ్యాన్ని,శరీరాన్ని, మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రక్రియ యోగ. ఇది ఎంతో ప్రాచీన కాలం నాటిది. రుషుల సాధనతో యోగా ప్రక్రియను రూపొందించారు. ఇది ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర ప్రక్రియ. యోగాతో మనిషి శరీరం, మనస్సు, ఆరోగ్యం అదుపులో ఉండగలవు. భారతదేశం చేసిన ప్రయత్నంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగగా దినోత్సవంగా గుర్తించింది. దీంతో యోగాకు ప్రాధాన్యంతో పాటు, అంతర్జాతీ యంగా దీనిని ఆచరించే వారి సంఖ్య పెరిగింది. యోగా అనేది 5వేల సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానం యొక్కఅంతర్భాగంగా గుర్తించారు. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలం కొన్ని శారీరిక కదలికలు ,ఇంకా శ్వాస పక్రియ అని మాత్రమే అనుకుంటారు. నిజానికి మానవుని అనంతమైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికగా నిరూపితం అయ్యింది. విజ్ఞానశాస్త్ర ప్రకారం యోగా అంటేపరిపూర్ణ జీవనసార విధానం. దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము ), భక్తి యోగము , రాజ యోగం మరియు కర్మ యోగములు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ పక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని , ఏకత్వాన్ని తీసుకువస్తాయి. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజుకునే ఆనందకర మైన అనుభూతి. ఇది సులభమైన, కష్టతరమైన శ్వాసపక్రియతో కూడుకున్నటువంటి పక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యంఏర్పడుతుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్నికలిగించే కార్యక్రమం. ఇందులో యోగాసనాలు,శ్వాసపక్రియ , యోగాకి సంబంధించిన జ్ఞానము. ఇంకా ధ్యానము పొందు పరిచబడి ఉంటాయి. యోగా చేస్తున్న వారిలో మానసిక, ఆరోగ్య సమస్యలు ఉండవని నిరూపితం అయ్యింది. నిత్యం యోగా చేసిన వారు ఆనందంగాను, ఉత్సాహంగానూ ఉండడాన్ని గమనించ వచ్చు. యోగాతో మనస్సు, శరీరం అదుపులో ఉంటుందని కూడా నిరూపితం అయ్యింది. ఇది వేల ఏళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది. అందుకే ఐక్యరాజ్యసమితి మన వినతిని గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించింది. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఆరోజు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక పగటి సమయం కావడమే. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపుపొందడంతో అదేరోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. యోగా దినోత్సవం అందుబాటులోకి వచ్చాక దీనిని ఓ కార్యక్రమంగగా కాకుండా నిరంతర ప్రక్రియగా ఆచరించడం మొదల య్యింది. అనేక దేశాలు, దీనిని ఆరోగ్యంలో భాగంగా అమలు చేస్తున్నాయి. ముస్లిం దేశాలు సైతం దీని ప్రాధాన్యాన్ని గుర్తించాయి.దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపు చేసే అవకాశం యోగా ద్వారా లభించగలదు. శరీరం సౌష్టవంగా ఉండేందకు కూడా యోగా ఉపయోగపడుతుందిం. ఇది నేర్చుకునే విద్యార్థులకు తమను తాము ఇంటి వద్ద నే చేసుకోవచ్చు. ఇది క్రోతగా నేర్చుకునేవారికి,రోజు సాధన చేసుకునేవారికీ అన్నిరకముల వయసుల వారికి ఉపయోగ పడుతుంది. చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసు కున్నాయి. దీర్ఘ కాలికమైన అనారోగ్యాల నుండి బయట పడ్డారు. ఇంకొందరికి ఇతరులతో మసలుకొనా విధానంలో మార్పులు వచ్చాయి. నెర్చుకునే వ్యక్తులు వారి అనుభూతులని వివవరించారు. వారు ఎంతో సంతోషంగా, ఆతురత తగ్గి,ఓర్పు పెరిగి,కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. యోగాలో ఉన్న అద్భుతమేమంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగాఉన్నవారైన,లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనకాల ఉన్న అంతరార్థం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారిరిక క్రమం నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కుదుట పడి, టెన్షన్‌ల నుంచి బటపడుతున్న తీరు చూస్తున్నాం. అలాగే ఎన్నోరకాల మానసిక రుగ్మతలకు యోగా ద్వారా పరిష్కారం దక్కుతోంది. యోగ మన జీవితంలోని అంతర్భాగమే. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్థమవుతుంది. యోగాలో ప్రధానమైనది ప్రాణాయామం. అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చే శక్తిని పెంచడం. సరైన శ్వాస పక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోనికి, మెదడులోనికి ప్రసరింపచేసి ప్రసక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయటంలో దోహదపడుతుంది. ఈ రెండింటి సమ్మేళనము ప్రాణాయామం. యోగాసనాలు శరీరానికి మనస్సుకు స్వత్చతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయి. ప్రాణాయామం యొక్క మెళకువ మనలను లోతైన లేదా ఘూఢమైన ధ్యానములోనికి తీసుకువెళుతుంది. యోగ సూత్రాలను సరళంగా, వివరంగా, అందరికి అందుబాటులోనికి తీసుకురావటమే లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అత్యంత లాభాన్ని నిజజీవితంలో ఎలా అనుభవించగలం అన్న అంశం మీద ఇది కేంద్రీకృతమై ఉంటుంది. ఆరోగ్య సమస్యలు గాని, భావావేశాలు గాని, వ్యక్తిగత జీవితం పైన ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాంటి వారు యోగా సాధన ద్వారా ఉపశమనం పొందవచ్చని నిరూపింతం అయ్యింది. జీవన సరళిలో చిన్న చిన్న మార్పులతో సమస్యలని సహజంగానే



అధిగామించడం సాధ్యమనికూడా తెలుసుకోవచ్చు. నిత్యంయోగా చేస్తూ ఆనందమయ జీవితం పొందడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఓ అరగంటయినా కేటాయిస్తే మంచి ఫలితం దక్కవచ్చు. ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నంగా భావించాలి.

# పాఠశాలల్లో యోగాకు ప్రణాళిక

## స్కూళ్లలో కరికులమ్‌లో చేర్చే యత్నాలు

## పిల్లలకు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

న్యూఢిల్లీ,జూన్20 (ప్రజామంటలు): ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నాయి. ఆట పాటలు, యోగాసనాలతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం నింపేందుకు రంగం సిద్ధం చేస్తున్నాయి. క్రీడాంశాల్లో యోగగాను జోడించి అనేక ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఏటా విద్యాశాఖ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందిస్తోంది. ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి మారిన పాఠ్యాంశాల ఆధారంగా బోధన తీరు మెరుగపడేలా చర్యలు తీసుకుంటుంది. ఎన్నో ఏళ్లుగా వ్యాయామ ఉపాధ్యాయులకు ఎలాంటి శిక్షణ తరగతులు లేవు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల ఆరోగ్యం, ఇతర అంశాలపై దృష్టిసారించలేక పోతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన విద్యాశాఖ ఇటీవల వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించింది. యోగా, ఆరోగ్యం, కరాటే, మానసిక అంశాలపై తర్ఫీదునిచ్చారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు కరవయ్యాయి. ప్రార్థన చేసేందుకు స్థలం కొరత పీడిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏడాదిలో స్వాతంత్య, గణతంత్య వేడుకల సమయంలో తప్ప క్రీడా పోటీల ఊసేలేదు. ఆసక్తి ఉన్నా విద్యార్థుల్లో ప్రతిభ కనుమరుగవుతోంది. అప్పడప్పుడు మండల, జిల్లా స్థాయి పోటీలకు తప్ప రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు కరవైంది. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రాధాన్యం లేక నిరాశకు గురవుతున్నారు. ఇన్నాళ్లుగా ఈ అంశాలకు దూరమైన పిల్లలకు సంపూర్ణత చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్దం చేశారు. మానసిక వికాసం, శరీర దారుఢ్యంతోపాటు మెదడు చురుకుదనంతో ఉండేలా సమగ్ర నిరంతర మూల్యాంకనం విధానంలో భాగంగా వ్యాయామ విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించారు. యోగా, ఆత్మరక్షణ కోసం కరాటే, క్రీడలు, ఆర్యోగంతో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న వ్యాయమ ఉపాధ్యాయులకు గతంలో నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగాసనాలు, కరాటే, ఆటలు, ఆర్యోగం తదితర విషయలపై బోధన ఎలా చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల మేథస్సు ప్రశాంతత కోసం చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు ను చక్కదిద్దుకుంటారు. ఆటలతోపాటు వ్యక్తిగత ఆరోగ్య పాఠాలు బోధించాలని వివరించారు. క్రీడల్లో ఉత్తేజపూరితంగా తర్ఫీదు ఇచ్చేలా శిక్షణ ఇచ్చారు. ప్రతి రోజు వ్యాయామ, ఆరోగ్య విద్యను అమలు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. ప్రతి రోజు ఓ పీరియడ్ కేటాయించాలని నిర్ణయించారు.. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రోజువారీగా నిర్ణయించిన ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు చేపట్టారు. క్రీడా మైదానాలను సిద్దం చేయాలని, బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని నిర్ణయించారు. క్రీడలతో పాటు అ÷-లథెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. వీటిపై ఇతర పాఠ్యాంశాల మాదిరిగానే సమ్మెటీవ్-1,2 పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతిభావంతులైన వారిని ప్రోత్సహిస్తూ జాతీయస్థాయిలో పాల్గొనేలా సిద్దం చేస్తారు. ఇతర దేశాల్లో బాల్య దశలోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్నారు. మన దగ్గర ఆటలాడుకోవాలనే ఆసక్తి ఉన్నా ఆట స్థలం కరవే...ప్రతిభ ఉన్నా శిక్షకుడి సేవలు దూరమే...ఎలాంటి శిక్షణ లేకున్నా ఏకలవ్యులా పలు పోటీల్లో విద్యార్థులు సత్తాచాటుతున్నారు. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ...మరికొన్నిటికి పోస్టుల మంజూరు లేదు...విద్యార్థుల్లో మానసిక పరిపక్వత లోపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు ఆందోళన కల్గిస్తున్నాయి. క్రీడా మైదానాలు లేని చోట సమీపంలో అందుబాటు లో ఉన్న స్థలాలను ఎంపిక చేసుకుని తీసుకోవాలి. సగానికిపైగా ఖాళీలు ఉండటంతో వీటిని భర్తీ చేయాలి. క్రీడాకారుల ప్రయోజనం కోసం ఆట వస్తువులు, ఇతర వసతులు కోసం నిధులను కేటాయించాలి. విద్యాక మిటీ సభ్యులను భాగస్వాములను చేసి ప్రజా విరాళాలతో ముందుకుసాగేలా ప్రతిపాదనలు తయారు చేసుకోవాలి. ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య అమలు చేస్తున్నప్పటికీ ప్రాథమికస్థాయిలో లేకపోవడం అన్యాయమే. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను పకడ్బందీగా అమలు చేస్తుండగా ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకమే. పలు పాఠశాలలకు క్రీడా వసతులు లేవు. పాఠశాలల గుర్తింపునకు ముందు కనీస వసతులు ఉంటేనే అనుమతి పత్రం ఇవ్వాలి. నిబంధనలు పాటించకుండానే అనుమతులు ఇవ్వడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రార్థన చేసుకునేందుకూ స్థలం లేకపోవడం గమనార్హం. ప్రైవేటు పాఠశాలల్లో కూడా వ్యాయమ విద్య పక్కాగా అమలు చేస్తే క్రీడా వెలుగులు అందుతాయి.

## కవిత్వం

### కొన్ని వరాలు..?
### కొన్ని శాపాలు..?

ఈ మనిషి జీవితంలో
ఒక చెడు రోజు ఉంది..!
ఒక మంచి రోజు ఉంది..!
ఒక రోజు అఖండ విజయం..!
ఒక రోజు ఘోర పరాజయం..!
ఒక రోజు నెత్తిన పిడుగులు..!
ఒక రోజు తలపై పూలవర్షం..!

నేడు ఒక పరాజితుడు
రేపు ఒక విశ్వ విజేత..!
నాడు అసెంబ్లీ గేటు
సైతం తాకలేవంటూ
అవహేళనకు గురైన నేత
నేడు అసెంబ్లీలో ఏకంగా
డిప్యూటి సియం
సీటునే ఆక్రమించడం
21 సీట్లకు పోటీ చేసి
21 సీట్లలో భారీ మెజారిటీతో
విజయఢంకా మ్రోగించడం..!
ఎక్కడివీ వరాలు..?
వసంతాలు..?
ఎంతకాలమీ శాపాలు ఈ
శనిరోజులు ..?

ఒక రోజు ఊహించని
ఊపిరాడని విషాదపు
ఊబిలో...
ఒక రోజు విలాసవంతమైన
వినోదభరిత విహార
యాత్రలో...
ఏమిటీ అదృష్ట దురదృష్టాలు...
ఎక్కడివీ అనుభవ పాఠాలు...
జీవితాంతం గుర్తుండే
గుణపాఠాలు..

రచన.
"కవి రత్న"
"సహస్ర కవి భూషణ్"
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
చరవాణి...9110784502

# మిమిక్రీ కళకు ప్రాణం పోసిన వేణుమాధవ్

## ప్రపంచానికి ప్రతిభను చాటిన మహనీయుడు

వరంగల్,జూన్20 (ప్రజామంటలు): మిమిక్రీ అనే కళను ప్రపంచానికి పరిచయం చేసి, దానిని ఐక్యరాజ్య సమితి వరకు తీసుకెళ్లిన ధీశాలి మన నేరెళ్ల వేణుమాధవ్ ధన్యజీవి. అంతటి మహానుభావుడు ఓ సామాన్యుడిలా మన కళ్లముందే నడయాడి మనలను వీడి వెళ్లారు. జూన్ 19న ఆయన వర్ధంతి. ఆయన ప్రేమించి, ప్రవచించిన మిమిక్రీని సజీవంగా మనకందించారు. మిమిక్రీ ఉన్నన్నాళ్లూ నేరెళ్ల వేణుమాధవ్ మనకు సాక్షాత్కరిస్తూనే ఉంటారు. వరంగల్ నుంచి ప్రారంభమైన నేరెళ్ల వేణుమాధవ్ మిమిక్రీ ప్రస్థానం ఐరాస వరకు వెళ్లిందంటే తెలుగువారిగా మనకన్న గర్వించేవారు ఉండరు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాలంలోనే అమెరికాలో ప్రదర్శనకు అవకాశం రావడంతో ఆయన పేరు దేశ వ్యాప్తంగా మార్మోగినప్పుడు తెలుగువారి గుండెలు మరింత పులకించి ఉంటాయి. ఆనాటి ఘటనలు తలుచుకుంటే నేటికీ మనం పులకించకుండా ఉండలేం. ఓ కళను సృష్టించిన స్రష్ట ఆయన. దానిని శబ్దప్రక్రియగా ఓ సబ్జక్టుగా రూపొందించి భావి తరాలకు మార్గం చూపారు. అయినా పురాణాల్లోనే ఇలాంటి చాతుర్యం ఉందని, అదంత భగవత్ కృప అని చెప్పుకుని, తన గొప్పతనమేమీ లేదని చెప్పుకోవడం ఆయన ఉదాత్తకు తార్కాణం. తనకు అబ్బిన మిమిక్రీ కళను ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 దేశాల్లో ప్రదర్శనలుగా ఇవ్వడం ఒక ఎత్తయితే 1971లో ఐక్యరాజ్య సమితిలో ప్రపంచ ప్రముఖుల గొంతులను అనుకరించి ప్రపంచం దృష్టినీ ఆకర్షించడం మరొక ఎత్తు. తన గొంతులో వెయ్యి గొంతుకలను పలికించడం ద్వారా మిమిక్రీ కళను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కళాకారుడు తెలుగువాడయినందుకు... భారతీయుడైనందుకు మనమంతా గర్వపడాలి. పదో ఏటలోనే మిమిక్రీ కళపై మక్కువ పెంచుకున్న నేరెళ్ల తన ఆశయం మేరకు మిమిక్రీపైనే దృష్టి సారించి దానిని జగద్విఖ్యాతం చేయకుండా ఉండివుంటే ఇవాళ మిమిక్రీ అన్నది ప్రపంచానికి తెలిసేది కాదు. ఆయన జీవితం ఓ పాఠం. ఆధునిక తరానికి ఓ సక్సెస్ స్టోరీ. పోతన పుట్టిన ఓరుగల్లులో పుట్టిన మట్టిబిడ్డగా వేణుమాధవ్ తన



గళం బలంతో ప్రపంచాన్ని శాసించారు. తొలితరం నటుడైన చిత్తూరు నాగయ్య స్వరాన్ని అనుకరించడం ద్వారా తన కళా ప్రస్థానానికి బాటలు వేసుకున్నది మొదలు ఆయన గొంతుకలో ఎందరి గొంతుకలు ఇమిడి పోయాయో చెప్పలేం. మహామహులే ఆయన గొంతుకకు పాదా క్రాంతులయ్యారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టినా..తనకు గుర్తింపు తెచ్చిన మిమిక్రీని మాత్రం వదలకుండా పెనవేసుకుని పోయారు. అలా మొదలైన ప్రస్థానం పది వేల ప్రదర్శనల వరకు కొనసాగిందంటే ఆయన పట్టుదల ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. మిమిక్రీకి ఏమాత్రం గుర్తింపు లేని రోజుల్లోనే ఆ కళపై మక్కువ పెంచుకుని దానికి అర్థం పరమార్థం చెప్పి ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి మన వేణు మాధవ్ ధన్యజీవి. ఆయన ప్రతిభాపాటవాలను గుర్తించిన భారత ప్రభుత్వం 2001లో పద్మశ్రీ పురస్కారాన్ని అందజేసింది. కాకతీయ విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్లు ఇచ్చి సత్కరించాయి. వివిధ రాష్టాల్లో ఆయన లెక్కలేనన్ని పురస్కారాలు, సత్కారాలు అందుకున్నారు. తిరుపతిలో అభిమానుల నుంచి గజారోహణ సత్కారం అందుకున్నారు.

# ఎస్.పి. శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ కు ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది

## శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేసిన అందరికీ అభినందనలు

జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు):
జగిత్యాల ఎస్పి గా విధులు నిర్వహించిన శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారు బదిలీ పై సూర్యాపేట జిల్లాకు వెళ్తున్న సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు (ఫేర్ వెల్) ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పి కి పోలీస్ అధికారులు వినూత్నంగా రీతిలో వీడ్కోలు పలికారు. జిల్లాలకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొని పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రజా శాంతి కోసం రాజీపడకుండా తనతో పాటు అంకితభావంతో సమిష్టిగా కృషి చేసినందుకు పేరు పేరునా హెూం గార్డ్ ఆఫీసర్స్ నుండి ఉన్నత అధికారుల వరకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చిన్న అవాంఛనియ సంఘటనలు జరగకుండా, గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా విధులు నిర్వహించిన అందరికీ అభినందనలు తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో ఉండేందుకు తన వంతు పూర్తి స్థాయిలో బాధ్యత నిర్వహించానని అన్నారు. గడిచిన 10 నెలల పాటు జిల్లాలో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారని, పోలీస్ అధికారులు సిబ్బంది రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఎస్పీ కి పోలీస్ అధికారులు గజమాలతో సత్కరించి పోలీస్ వాహనంలో ఎక్కించి అందరు పోలీసు అధికారులు వాహనాన్ని తాడుతో లాగుతూ ర్యాలీగా ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీమ్ రావు, డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, డిసిఆర్ బి, ఎస్.బి., సిఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీనారాయణ, రఫీక్ ఖాన్, మరియు సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, సురేష్, నవీన్, ఎస్.ఐ. లు జానీమియ, వేణు మరియు ఎస్.ఐ. లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.








జగిత్యాల జిల్లా జడ్జి నీలిమ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

# గ్రేటర్ వరంగల్ మహా నగరపాలక సంస్థ బడ్జెట్ ఆమోదం



హనుమకొండ జూన్ 20 (ప్రజామంటలు):
గ్రేటర్ వరంగల్ మహా నగరపాలక సంస్థ ఆద్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు. సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ.... వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2024-2025 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బుధవారం పాలక వర్గం ఆమోదించింది. 1/3 కోరం ఉన్న తర్వాత బడ్జెట్ ప్రారంభించడం జరిగింది. బల్దియా అకౌంట్స్ అధికారి బడ్జెట్ అంచనాలను వెల్లడించగా మెజారిటి సభ్యులు అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను చింది. రూ.650 కోట్ల 12 లక్షల అంచనాలతో బడ్జెట్ రూపొందించారు. ఇందులో రూ.237 కోట్ల 2 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ. 10 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారని ఎమ్మెల్యే గారు తెలియజేయడం జరిగింది. సర్వసభ్య సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, జిడబ్ల్యూఎంసి మేయర్ గుండు సుధారాణి బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు




భీమదేవరపల్లి జూన్ 20 (ప్రజామంటలు):
భారతదేశ జనాభాలో 60% శాతం ఉన్న బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశానికి (బీసీ) ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవ సారి బీజేపీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా తక్షణమే స్పందించి బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చెయ్యాలని అన్నారు. అదేవిదంగా కేంద్ర మంత్రి వర్గంలోకీ తెలంగాణ ఎంపీల్లో మన ఉమ్మడి జిల్లా కరీంనగర్ ఎంపీ బండి సంజేయ్ కుమార్ ని క్యాబినెట్ లోకి తీసుకోవడం యావత్ తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాజు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పెట్టాం మల్లిఖార్జున స్వామి, మౌటం బాలయ్య ముదురాజ్, పోతూ రవి, రాజు, తిరుపతి మొగిలి తదితరులు పాల్గొన్నారు.



నూతన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాదును కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన జరుపుల రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు

# నీట్ పేపర్ లీకేజీపై తక్షణమే విచారణ జరిపించాలి

### కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సిపిఐ నాయకులు

ఎల్కతుర్తి జూన్ 20 (ప్రజామంటలు):
మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు మాట్లాడుతూ%ూ%. నీట్ పేపర్ లీకేజీపై జుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేయాలని, వైద్య విద్య ప్రవేశ పరీక్షలను రాష్ట్రాలకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తంద ముండయ్య, గడ్డం రాజనర్సు, మర్రి విజయ్, ఇంజాల పోశయ్య, పిన్ రెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఐఏఎస్ ని స్వాగతించిన జగిత్యాల టిఎన్జీవోలు

జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు):
జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బుడుమజ్జి సత్యప్రసాద్ ఐఏఎస్ ని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్ మరియు జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాను అని రంగాల్లో ముందు ఉంచడానికి జిల్లా ఉద్యోగులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బుడుమజ్జి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులందరి సహకారంతో సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు చేరవేద్దామని జిల్లాకు మంచి పేరు తీసుకొద్దామని అందరం కలిసిమెలిసి పని చేద్దామని ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ నాయకులు సాహెద్ బాబు, రవీందర్, మహమూద్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, మధుకర్, సురేందర్ నాయక్, వెంకట పవన్, సునీత్ కుమార్, నర్సయ్య, సోహేల్, మమత, శైలజ, శ్రావణి, ఇంద్రజ, శివాని, పవిత్ర, రాధిక, సుధారాణి, ఉమ, శంకరమ్మ, స్వరూప, భాగ్య, నీలిమ, లత, కవిత, విజయలక్ష్మి, రమ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

### కేశవపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక






ఎల్కతుర్తి జూన్ 20 (ప్రజామంటలు):
కేశవపురం గ్రామంలో ఎల్కతుర్తి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి పుట్ట రవి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా అరేపల్లి అర్జున్ మాదిగ, అధికార ప్రతినిధి ఎల్తురి ప్రభాకర్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎల్తూరి ఆనందం, మరాఠీ కార్తీక్, ఈర రజినీకర్, ప్రధాన కార్యదర్శి బొక్క రాజు, కార్యదర్శి ఈర మధుకర్, కార్యవర్గ సభ్యులు, ఏళ్తురి సురేష్, ఈర రాజు, ఏళ్తూరి అమర్నాథ్, ఈర మహేందర్, మేకల కిషన్, ఈర భీంరాజ్, ఈర సునీల్, ఈర కమలాకర్. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పుట్ట రవి మాదిగ మాట్లాడుతూ.... జులై 7న వరంగల్లో మాదిగల ఆత్మగౌరవ కవత్ విజయవంతం కోసం నూతన కమిటీలను ఏర్పాటు చేసి ఎల్కతుర్తి మండలంలోని గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలు పునర్ నిర్మాణం చేస్తూ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ సైనికులుగా కవాతుకు సిద్ధం కావాలని తెల్లచొక్కా నల్ల కండువా తలపై టోపీ చేతిలో జెండా పట్టుకుని కవాతుకు సిద్ధం కావాలని గౌరవ మందకృష్ణ మాదిగ గారి పిలుపు అందుకొని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల సుదీర్ఘమైన పోరాటం కుల సంఘములతో ఏర్పడ్డ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఈరోజు ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను ఎమ్మార్పీఎస్ ఉద్యమం సాధించి పెట్టింది.

### నులిపురుగుల నివారణ అందరి బాధ్యత

### మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు):



నులిపురుగుల నివారణ అందరి బాధ్యత అని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. గురువారం పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి మాట్లాడారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణిస్తారని తెలిపారు. నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను ప్రతీ విద్యార్థికి తప్పనిసరిగా వేయాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు చుట్టూ ఉన్న వారినిసైతం పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి, వైద్య బృందం పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



హుజూరాబాద్ జూన్ 20 (ప్రజామంటలు):
హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలకు వేశారనీ పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సూపర్వైజర్ రమేష్, ఏఎన్ఎం వనిత, ఆశా వర్కర్లు అరుణ, రమాదేవి ల పర్యవేక్షణలో పిల్లలకు వేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రమేష్ మాట్లాడుతూ ఒకటవ సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు వరకు పిల్లలు తప్పనిసరిగా మాత్ర వేసుకోవాలని దీనివలన కడుపులో ఉన్న నులిపురుగులు అంతమవుతాయని, గురువారం రోజున అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ సెంటర్లలో కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ.... పిల్లలు అపరిశుభ్రత ఉన్న ప్రాంతాలలో ఆటలాడటం వలన, తిరిగి అవే చేతులని నోటిలో పెట్టుకోవడం వలన నులిపురుగులు వ్యాప్తి చెందుతాయని, దీనివలన పిల్లలు వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంటుందని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ చేతులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నులిపురుగులు కడుపులో వృద్ధి చెందుతే రక్తహీనత, వాంతులు, విరోచనాలు తదితర రోగాలు వ్యాప్తి చెందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, సూపర్వైజర్ రమేష్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనకి చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు):
రోగులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించడానికి ఆసుపత్రి సందర్శన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, ఐ.సి.యు. , ఆపరేషన్ థియేటర్, మేల్, ఫిమేల్ వార్డులు, సిటీ స్కాన్, స్కానింగ్ రూమ్, ఎక్స్-రే, క్యాన్సర్ రోగుల చికిత్స కేంద్రాన్ని, వయో వృద్ధుల ఫిజియో థెరపీ సేవ కేంద్రంలను కలెక్టర్ పరిశీలించారు. ఆయా వార్డులలోని రోగులతో ముచ్చటిస్తూ అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ప్రైవేట్ జీవనాధార మందుల దుకాణం ఏర్పాటుపై వైద్యులను అడిగి తెలుసుకుని వెంటనే తొలగించాలని సూచించారు. ఆసుపత్రిలో శానిటేషన్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రేపటిలోగా చెత్త చెదారాన్ని, పనికిరాని స్క్రాప్ ను తొలగించాలని శానిటేషన్ ఇంచార్జీని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు, ఆర్.ఎం.ఓ. రాజేంద్ర ప్రసాద్, వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

# నూతన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు



జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్ గా భాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, సంయుక్త రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అలిశెట్టి ఈశ్వరయ్య, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీకూరి శ్రీహరి, బి.సి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కోఆర్డినేటర్ హృషికేష్, తిరుపురం శ్రవణ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలోని పాత దరఖాస్తుల సమస్యలు పరిష్కరిస్తూ కొత్త దరఖాస్తుల కు అవకాశం కల్పించండి

### ఎంపిడిఓ వినతి పత్రం అందజేసిన ఎంపిటిసి



గొల్లపల్లి జూన్ 20 (ప్రజామంటలు):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమములో వివిధ పతకాలకు గాను వివిధ గ్రామాలలో నిరుపేదలు దరఖాస్తూ చేసుకోవడం కాని అందులో గృహజ్యోతి, గ్రుహలక్ష్మి పతకాలను ప్రభుత్వం అమలు చేసినప్పటికి, కొందరికి గృహజ్యోతి దరఖాస్తూ చేసుకునప్పటికి ఆన్ లైన్ లో చూపడం లేదు, గ్రుహలక్ష్మి కి గ్యాస్ కనెక్షన్ కి ఆదార్ కు మ్యాచ్ కాకపోవడం వలన ఏజెన్సీ వారు మావద్ద అన్ని సక్రమంగానే ఉన్నాయని తెలిపిన నేపథ్యంలో ఆన్ లైన్లో మాత్రం కనెక్షన్ కు, ఆదార్ కార్డు మ్యాచ్ కాకపోవడం లేదు. ఇప్పటి మండలంలోని గ్రామాల ప్రజలు గ్యాస్ సబ్సిడీ కాని, ఉచిత కరెంటు పొందలేక పోతున్నారు. ప్రభుత్వం గతంలో ప్రజా పాలన కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని చెప్పినప్పటికీ మొదటి ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించి 6 నెలలు గడిచినప్పటికీ గత దరఖాస్తుల సమస్యల పరిష్కారం లబించలేదు మరియు కొత్త దరఖాస్తులు తీసుకోవడం లేదు. కావున పాత దరఖాస్తుల పరిష్కారం చూపుతూ, కొత్త దరఖాస్తులు స్వీకరించాలని ఎంపిడిఓ కు ఎంపిటిసి గోవిందుల లావణ్య-జలపతి వినతి పత్రం అందజేశారు.

# రూ. 2 లక్షల 50 వేల ఎల్ఓసి అందించిన ఎంపీ కడియం కావ్య



వేలేరు జూన్ 20 (ప్రజామంటలు):
వేలేరు మండల కేంద్రంలోని గ్రామానికి చెందినటువంటి, ఎండి ఆఫీస్, భార్య తాయాబ, గత నెల రోజుల నుండి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్, చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయాన్ని వేలేరు గ్రామ మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్,గారికి బాధిత కుటుంబీకులు తెలుపగా, వారు కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లినారు, వెంటనే వారు స్పందించి ప్రభుత్వం ద్వారా, 2,50,000 (రెండు లక్షల యాభై వేల) రూపాయల ఎల్ఓసి ని ఎంపీ కడియం కావ్య చేతుల మీదుగా వారికి అందజేశారు. వారు కడియం శ్రీహరి కి, ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ తో పాటు మహమ్మద్ యూసఫ్, ఎండి బాబా, సాజిద్ పాషా మొదలగు వారు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



గొల్లపల్లి జూన్ 20 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే పాఠశాలలో ఎంపీపీ నక్క శంకరయ్య అధ్యక్షతన పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేసి నులిపురుగుల నివారణ కార్యక్రమం ప్రారంభించారు. డా.సిహెచ్ నరేష్ మాట్లాడుతూ.... పిల్లలలో నులిపురుగులు ఉండడం వలన పిల్లల ఎదుగుదల, రక్తహీనత, కడుపునొప్పి, విరేచనాలు, వాంతులు, పోషకాహార లోపం, శారీరక మానసిక అభివృద్ధి కుంటుపడడం జరుగుతాయని తెలిపారు. కూరగాయలు పండ్లు శుభ్రంగా కడిగిన తర్వాత తినాలి ,మల్ల విసర్జన తర్వాత తినేటప్పుడు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి, పరిశుభ్రమైన నీరు త్రాగవలెను. మండలంలో 98 శాతం విద్యార్థినీ విద్యార్థులకు మాత్రలు వేసినాము. మిగతా పిల్లలకు జూన్ 27వ తేదీన వేయగలము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకరయ్య స్పెషల్ ఆఫీసర్ సాయిబాబ, పాఠశాల ప్రిన్సిపాల్, పద్మా రెడ్డి, సిహెచ్ఓ గట్టు శ్రీధర్, నరేందర్, ఏఎన్ఎంలు రజిత నిర్మల, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న ఛాంబర్ ను ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు. పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని తాజా, మాజీ కార్పొరేటర్లు, తదితరులు.

# పరిశుభ్రత తోనే వ్యాధుల నివారణ

### జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి శ్రీనివాస్

### రామ కిష్టయ్య సంగన భట్ల





ధర్మపురి జూన్ 20 (ప్రజామంటలు):
పరిశుభ్రత తోనే అధిక వ్యాధుల నివారణ సాధ్యమని జగిత్యాల జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి శ్రీనివాస్ ఉద్ఘాటించారు. గురువారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ పక్షాన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రత తోనే చాలా వరకు వ్యాధులు సోకకుండా అరికట్టడం సాధ్యమన్నారు. బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయరాదన్నారు. భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, పండ్లను, కూరగాయలను శుభ్రమైన నీటితో కడిగి వాడలని, శుభ్రమైన నీటిని త్రాగాలి అని, గోర్లను, చిన్నవిగా శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. 1నుండి 19 ఏళ్ల మధ్య వయసున్న వారికి 17,842 మందికి నేరేళ్ళ ఆరోగ్య కేంద్ర పరిధిలో ఆల్బెండ జోల్ మాత్రలు వేయడం లక్ష్యంగా చేసుకొని, కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. పిల్లలకు మాత్రలను వేశారు. ధర్మపురి ఎంపీపీ చిట్టిబాబు, జెడ్పీటీసీ అరుణ, మున్సిపల్ కౌన్సిలర్లు వేముల నాగరాణి, గరిగె అరుణ, మున్సిపల్ కమిషనర్ బాలె గంగాధర్, నాయకులు అనంతుల లక్ష్మణ్, నేరెళ్ళ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ అవంతి, జిల్లా కార్యక్రమ పర్యవేక్షకులు శ్రీధర్, సి హెచ్ ఓ శ్రీనివాస్, హెచ్ఈఓ సతీష్, ఎంఎల్ హెచ్ పి మామిడి వినయ్, ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశా, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అల్బెండజోల్ మాత్రలు పంపిణి చేసిన జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి



జమ్మికుంట జూన్ 20 (ప్రజామంటలు):
జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కాకతీయ ఈ టెక్నో స్కూల్ విద్యార్థి విద్యార్థులకు అల్బెండజోల్ టాబ్లెట్ పంపిణీ చేసిన దేశిని స్వప్న కోటి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్. దేశిని స్వప్న మాట్లాడుతూ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఒకటో సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు అందరూ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని కోరడం జరిగింది విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలని చురుకుగా చదువుకోవాలని మంచి విటమిన్స్ ఫ్రూట్స్ తినాలని వారు ఉండే పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉండాలని స్కూల్లో కూడా స్కూల్ యజమాన్యం పరిశుభ్రంగా చూసుకోవాలని స్కూల్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ చందన మెడికల్ ఆఫీసర్. ఆర్ శంకర్ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. రత్నకుమారి సూపర్వైజర్. డి రజిత ఏఎన్ఎం. ఆశ వర్కర్స్ మరియు కాకతీయ ఈ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరంతర సామాజిక సేవకులు జర్నలిస్టులు

### ప్రమాద బీమా పాలసీలను తీసుకోవాలి - ప్రెస్ క్లబ్ (జేఏసీ) అధ్యక్షులు వాసరి రవి



రాయికల్ జూన్ 20 (ప్రజామంటలు):
సమాజంలో ప్రజలకు నిరంతర సామాజిక సేవకులుగా జర్నలిస్టులు పని చేస్తున్నారని రాయికల్ మండల ప్రెస్ క్లబ్ (జేఏసీ) అధ్యక్షులు వాసరి రవి అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన వర్కింగ్ జర్నలిస్టులకు వ్యక్తిగత ఇన్సూరెన్స్ పాలసీ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుత తరుణంలో జర్నలిస్టులు వృత్తియే దైవంగా సమాజసేవ పరమావధిగా భావించి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. మహమ్మారి కరోనా కల్లోలంలోను, ప్రస్తుతం నవీన సమాజంలోనూ చాలీచాలని వేతనాలతో, నిరంతరం వృత్తియే దైవంగా భావించి, ప్రమాదాలను సైతం లెక్కచేయకుండా తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తిస్తున్నారని, మన కుటుంబాలకు మనమే రక్షగా ఉండేందుకు ప్రమాద బీమా పాలసీలను తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన వ్యక్తిగత వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా రూ. 10 లక్షలు విలువగల పోస్టల్ పాలసీలను చేయగా, అట్టి పాలసీ కార్డులను స్థానిక సబ్ పోస్ట్ మాస్టర్ బి. రాజు, స్థానిక ప్రెస్ క్లబ్ నాయకుల సమక్షంలో వర్కింగ్ జర్నలిస్టులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి,సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, డాక్ సేవక్ ఉమా మహేష్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

### కలెక్టర్ సత్య ప్రసాద్




జగిత్యాల జూన్ 20 (ప్రజామంటలు):
వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని జిల్లా కలెక్టర్ బుడిమజ్జి సత్య ప్రసాద్ అన్నారు.గురువారం కలెక్టర్ చాంబర్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా పదవీభాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ సత్య ప్రసాద్ ను జిల్లా సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు కలిసి స్వాగతిస్తు పుష్పగుచ్చాలు అందించి పట్టు శాలువాలతో సన్మానించి మేమొంటో అందజేశారు..అనంతరం అసోసియేషన్ ముద్రించిన సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రచార పత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. తమ అసోసియేషన్ ముద్రించిన సిటిజన్స్ చట్టం అవగాహన పిలుపు పుస్తకాన్ని హరి ఆశోక్ కుమార్ అందజేశారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోసీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని , ప్రభుత్వం తరపున నిర్మిస్తున్న వృద్ధాశ్రమం నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరగా తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,సీనియర్ సిటిజన్స్ జిల్లా ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, నాయకులు దిండిగాల విఠల్, తీశ్ రాజ్, గంగాధర్, కరుణ, జగిత్యాల మండల అధ్యక్షుడు బి. రాజేశ్వర్, రుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, సారంగపూర్ మండల అధ్యక్షుడు కాలగిరి గంగ రెడ్డి, ధర్మపురి అధ్యక్షుడు కె. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆర్.యం. ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చిగురుమామిడి జూన్ 20 (ప్రజామంటలు):
గురుమామిడి మండలం లోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరితను కలిసి విన్నవించారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖమాత్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి చిటమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చీల లక్ష్మా రెడ్డిలు మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు, మాడల్ స్కూల్ పిల్లలకు రవాణా సౌకర్యం మెరుగు పర్చాలని కోరగా ఆర్ యం, డిప్యూటీ ఆర్ యం భూపతి రెడ్డి సానుకూలంగా స్పందించారు. హుస్నాబాద్ నుండి చిగురుమామిడి, చిన్న ముల్కనూర్, ఇందుర్తి మీదుగా హైద్రాబాద్ వరకు, హుస్నాబాద్ నుండి కరీంనగర్ వయా పీచుపల్లి, మాడల్ స్కూల్ బస్ గాగిరెడ్డి పల్లి నుండి లంబాడి పల్లె మీదుగా, హుస్నాబాద్ నుండి సుందర గిరి, ఇందుర్తి, ముదిమాణిక్యం, రామంచ ముల్కనూర్ మీదుగా కరీంనగర్, కరీంనగర్ నుండి కోహెడ వెళ్లే బస్ రామంచ మీదుగా పునరుద్దరించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండు రూట్లలో తక్షణమే బస్ సర్వీస్ కలిపిస్తామని, కొత్త బస్సులు రాగానే మిగతా రూట్లలో సౌకర్యం కలిపిస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి చొరవ చూపి బస్ సౌకర్యం కల్పించడం పట్ల కాంగ్రెస్ నాయకులు ధన్యవాదములు తెలిపారు.



# ఎపి అంటేనే పోలవరం..అమరావతి

## ఈ రెండో రాష్ట్రానికి జీవనాడి
## అమరావతి నిర్మాణం కోసం ఇక ప్రత్యేక శ్రద్ధ
## రైతుల త్యాగం మరువలేనిదని వెల్లడి
## అమరావతిలో పర్యటించిన సిఎం చంద్రబాబు







అమరావతి,జూన్20 (ప్రజా మంటలు):
ఏపీ అంటే అమరావతి, పోలవరం అని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఈ రెండూ జీవనాడి అని అన్నారు. గురువారం అమరావతి నిర్మాణాల పరిశీలన అనంతరం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో చంద్రబాబు మాట్లాడారు అమరావతి రైతులు 1631 రోజులు ఆందోళన చేశారు. ఈ సంఖ్య కలిపితే వైకాపాకు వచ్చిన సీట్లకు సరిపోలుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాజధాని పూర్తవుతుందనే నమ్మకంతో పోరాటాన్ని విరమించారు. రైతులందరికీ మనస్ఫూర్తిగా నమస్కారాలు. ఏపీ అంటే అమరావతి, పోలవరం. ఎవరూ పక్క రాష్ట్రాలకు వలస వెళ్లకుండా ఉండాలనే ఉద్దేశంతో ఇక్కడ రాజధాని నిర్మాణం చేపట్టామని అన్నారు. పోలవరం పూర్తయితే రాష్ట్రం మొత్తానికి నీరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చాం. పోలవరం పూర్తయితే రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. అందుకోసం విభజన చట్టం తోడ్పాటు తీసుకున్నాం. పోలవరాన్ని వైకాపా ప్రభుత్వం గోదారిలో కలిపేసింది. రాష్ట్రానికి వరంగా మారాల్సిన పోలవరం శాపంగా మారింది. ఇటీవల ఎన్నికల్లో కూటమికి చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని విజయం ప్రజలు కట్టబెట్టారు. వైకాపా 11 సీట్లకే పరిమితమైంది. రాజకీయాలకు పనికిరాని వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో గత అయిదేళ్లు ప్రత్యక్షంగా చూశాం. అమరావతి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాదు. కేంద్ర నిధులతో పోలవరం కట్టి, ఇక్కడి నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటే సాగునీటి రంగానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. పోలవరం సందర్శించాక చాలా బాధేస్తోంది. ప్రజావేదికను కూల్చి జగన్ పాలన ప్రారంభించారు. పవిత్ర జలాలు, మట్టి తీసుకొచ్చి ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతం కాబట్టి ఆ మట్టే మనల్ని కాపాడింది. పవిత్రమట్టి చూసిన తర్వాత అదే అనిపించింది. కొన్ని అల్లరిమూకలు ఇక్కడ ఏర్పాటు చేసిన నమూనాలను కూడా ధ్వంసం చేశాయి. అమరావతి రైతులు వాటిని కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. పైపులు, రోడ్డు, మట్టిని దొంగతనం చేస్తున్నా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎక్కడ కట్టిన బిల్డింగులు అలాగే ఉన్నాయి. ఐకానిక్ కట్టడాలన్నీ నిలిచిపోయాయి. ఎలాంటి మార్పు చేయలేదు. పూర్తి కావాల్సిన ఎన్నో పనులు నిలిపివేశారు. ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు, అసెంబ్లీ బిల్డింగ్ ఉండాల్సిన చోట తుమ్మచెట్లు మొలిచాయి. రాజధాని పూర్తయి ఉంటే (చిత్రాన్ని చూపించారు) ఈ పాటికి ఇలా ఉండేది. కేంద్రం ఇచ్చిన ప్రోత్సాహంతో రాష్ట్రంలోని ప్రాంతాల్లో 11 కేంద్రీయ విద్యాసంస్థలు ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఆనాడే స్పష్టమైన విధానం ప్రకటించామని అన్నారు. శివరామకృష్ణ కమిటీ చెప్పినట్లుగా సెంట్రల్‌లో అమరావతిని ఏర్పాటు చేశాం. అయినా రాజధానిపైన బురదజల్లే ప్రయత్నం చేశారు. అమరావతి బ్రాండ్‌ను దెబ్బతీయాలని చూశారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ అని ఆరోపించారు. విషం చిమ్మి సింగపూర్ కన్సార్టియంను తరిమేశారు. ఇక్కడి రైతులు స్వచ్ఛందంగా భూములిస్తే వారిపై ఎన్నో అపవాదులు వేశారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారు. అయిదేళ్ల తర్వాత మీ రాజధాని ఏది అని అడిగితే చెప్పుకోలేని పరిస్థితికి తీసుకొచ్చారు. ఇలాంటి వ్యక్తులకు ఓటేసిన వారు ఆలోచించుకోవాలి. అమరావతి, పోలవరం మాకేం సంబంధం అనుకోవద్దు. తెలుగుజాతి గర్వంగా తలెత్తుకునేలా రాజధాని నిర్మాణం ఉండాలన్నదే తమ సంకల్పమని అన్నారు. కర్నూలును ఆధునిక నగరంగా తయారు చేయాలి. 70-80 దేశాల్లో తెలుగు ప్రజలు అమరావతిని నాశనం చేయడంపై నిరసన తెలిపారు. రౌడీయిజం రాజకీయాల్లో లేకుండా చేస్తాం. అలాంటి వారిని ఉక్కుపాదంతో అణచివేస్తాం. రుషులు తపస్సులు చేసిన ప్రాంతం రుషికొండను నాశనం చేశారు. ఖజానా మొత్తం ఖాళీ అయ్యింది. లెక్కలు చూపించి.. చూపించకుండా ఎన్నో చోట్ల అప్పులు తీసుకొచ్చారు. హిరోషిమా, నాగసాకిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజావేదికను జగన్ విధ్వంసానికి గుర్తుగా అలాగే ఉంచుతాం.గత సీఎంలు చేతనైతే అభివృద్ధి చేశారు. లేకుంటే ఊరుకున్నారు. జగన్ అలా చేయలేదని చంద్రబాబు తీవ్ర స్థాయిలో గత వైకాపా ప్రభుత్వంపై మండిపడ్డారు.

# త్వరలోనే ఉద్యోగాల నోటిఫికేషన్

## మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్,జూన్20 (ప్రజా మంటలు):
అతి త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ధర్నా చౌక్‌లో విద్యార్థుల ధర్నాపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. త్వరలోనే గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలు ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగాల ఖాళీలను గుర్తించి అతి త్వరలోనే నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలన్నీ నెరవేరుస్తామని మాటిచ్చారు. కొందరు విద్యార్థులు, నిరుద్యోగ మిత్రులు ఈరోజు ధర్నా చేస్తున్నారన్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో లీగల్ ఇబ్బందులు రాకుండా ఉండేందుకు నిపుణులతో చర్చిస్తున్నామని అన్నారు. జీవో 46 బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# పట్టపగలే మేడ్చెల్‌లో దొంగలదోపిడీ

## బంగారం షాపులో చొరబడి దోచుకున్న దుండగులు



హైదరాబాద్,జూన్20 (ప్రజా మంటలు):
హైదరాబాద్ నగరంలో పట్టపగలు భారీ చోరీ జరిగింది. మేడ్చల్ కేంద్రంలో పట్టపగలే పెద్ద దొంగతనం జరిగింది. బంగారం షాపులోకి వచ్చిన దోపిడీ దొంగలు.. కత్తితో షాపు ఓనర్‌ను పొడిచి.. బంగారం దోచుకుని.. బైక్ పై వెళ్లిపోయారు.. సమీపంలోనే పోలీస్ స్టేషన్ సైతం ఉండటం మరింత సంచలనంగా మారింది. గురువారం మధ్యాహ్నం మేడ్చల్ పోలీస్ స్టేషన్ కు ఆనుకొని ఉన్న జగదాంబ జ్యూవెలరీ షాపుకు ఇద్దరు వచ్చారు. ఇందులో ఒకరు మాస్క్, మరొకరు బురఖాను ధరించి షాపులోకి వచ్చారు. బంగారం కొనే విధంగా నటించిన బురఖా దొంగ తన దగ్గర ఉన్న కత్తితో షాప్ ఓనర్ శేషారంపై దాడి చేసి దొరికినంత బంగారాన్ని ఎత్తికెళ్లారు. వెంటనే షాప్ ఓనర్ కేకలు వేయడంతో దొంగలు బైక్ పై అక్కడినుండి పరారయ్యారు. పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్ ను సైతం లెక్కచేయకుండా బంగారం దోపిడీ చేసి పారిపోయారు దొంగలు. ఇదంతా అక్కడ ఉన్న సీసీ కెమెరాలతో రికార్డు అయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. దొంగలను అంతరాష్ట్ర ముఠాగా గుర్తించారు. బంగారం ఎంత పోయిందో తెలియాల్సి ఉంది. ఇద్దరు దొంగలు క్షణాల్లో ఓ బంగారం షాపులోకి చొరబడి ఉన్నది మొత్తం ఊడ్చుకుపోయారు. మేడ్చల్‌లో ఉన్న జగదాంబ బంగారం షాపునకు ఇద్దరు దుండగులు బుర్కా వేసుకుని వచ్చారు. కత్తితో షాపు యజమాని మెడ కింద పొడిచి బంగారం ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దుండగుల కోసం గాలిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులు ఓ పల్సర్ బైకుపై నగల దుకాణానికి వచ్చారు. ఆ బైకును షాపు ముందే పార్క్ చేసి ఉంచి.. ఇద్దరూ లోనికి వెళ్లారు. ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు బుర్ఖా వేసుకోగా.. మరొక దొంగ సాధారణ దుస్తుల్లోనే ఉన్నాడు. షాపులోనికి ప్రవేశించిన కొన్ని క్షణాల వ్యవధిలోనే తొలుత అక్కడున్న సేల్స్ పర్సన్‌ని బుర్ఖా వేసుకున్న వ్యక్తి బెదిరించారు. అతను వెంటనే లోనికి వెళ్లిపోగా.. ఓనర్ ను బెదిరించి వారు తెచ్చుకున్న బ్యాగుల్లో కొన్ని బంగారు వస్తువులను దోచుకొని బయటికి పరుగులు తీశారు. అప్పటికే ఓనర్ పై బుర్ఖా వేసుకున్న వ్యక్తి కత్తితో దాడి చేశాడు. బయటకు పరుగున వచ్చి బైక్ పై పారిపోతున్న వారిపై ఓ ఇనుప స్టూలుతో సేల్స్ మేన్ దాడి చేశాడు. అయినా వారు బైక్ పై ఉడాయించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# సింగరేణిపై కాంగ్రెస్,బిజెపిల కుట్రలు

## వేలం పాటలను ఎందుకు అడ్డుకోరు
## మండిపడ్డ మాజీమంత్రి కెటిఆర్



హైదరాబాద్,జూన్20 (ప్రజా మంటలు):
సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా.. ఉద్దేశ పూర్వకంగా కుట్ర జరుగుతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాడు 16 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలో నిర్ణయాత్మకంగా ఉంటామని కేసీఆర్ చెబితే.. వాటితో ఏం చేస్తారని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 16 ఎంపీ సీట్లు వచ్చిన తెదేపా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో భాజపా, కాంగ్రెస్‌కు చెరో 8 సీట్లు ఉన్నాయి. బొగ్గు గనుల వేలం పెట్టవద్దని గతంలో పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఒడిశాలో రెండు గనులను వేలం లేకుండా నైవేలీ లిగ్నైట్‌కు అప్పగించారు. అలాగే గుజరాత్‌లో రెండు ప్రభుత్వ రంగ సంస్థలకు 2015లో వేలం లేకుండానే నేరుగా నాలుగు గనులు కేటాయించారు. తమిళనాడులో కూడా బొగ్గు గనులను వేలం నుంచి మినహాయించాలని ఆ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు అన్నామలై కేంద్ర మంత్రిని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్లే నష్టాల్లోకి వెళ్లింది. ఛత్తీస్‌గఢ్‌లోని బైలదిల్ల అనే గనిని క్యాప్టివ్ మైన్ కింద కేటాయించాలని వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ అడిగితే కేంద్రం ఇవ్వలేదు. ఆప్షన్‌లో అదానీకి అప్పగించింది. సొంతగని లేకపోవడంతో నష్టాల్లోకి వెళ్లిన విశాఖ ఉక్కును అమ్మాలని చూశారు. ఇప్పుడు సింగరేణి విషయంలో కూడా అదే విధమైన వ్యూహం అలవంబించబోతున్నారు. ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న కుట్ర ఇది. 2021 డిసెంబరు 11 నాడు సింగరేణికి కోల్ బ్లాక్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి వైఖరి ఎందుకు మారింది? వేలంలో పాల్గొంటామని ఇప్పుడు చెబుతున్నారు. తెలంగాణలోని బొగ్గు గనులు వేలం వేయకుండా ఇప్పటి వరకు భారాస రక్షణ కవచంలా నిలిచిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి సింగరేణిని ఖతం చేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బొగ్గు గనుల యాక్షన్‌ను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. 16ఎంపీల పవర్ ఏంటో ఏపీని చూస్తే తెలుస్తుందని ఉద్ఘాటించారు. రేవంత్ ఎందుకు ఆపడం లేదు. కేసుల భయమా? అని ఎద్దేవా చేశారు. అందుకే 16ఎంపీలు గెలిపించాలని ప్రజలను కోరామన్నారు. సింగరేణి మెడ మీద కేంద్రం కత్తి పెడితే సీఎం రేవంత్ ఆ కత్తికి సాన పడుతున్నారని సెటైర్లు విసిరారు. సింగరేణికి ప్రమాదం వస్తే కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. సింగరేణిని కార్పొరేట్ గద్దలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నిర్ణయాన్ని అడ్డుకుంటామన్నారు. వేలంలో పాల్గొనే వారు ఆలోచించాలని కోరారు. ఈ నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా, గుజరాత్‌లో ప్రభుత్వ సంస్థలకు ఇచ్చి ఇక్కడ సింగరేణికి బొగ్గు బ్లాక్స్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సింగరేణి వేలంలో ఎందుకు పాల్గొనాలని నిలదీశారు.

# పాడైన మటన్‌తో బిర్యానీ

## అల్ఫా హోటల్‌కు లక్ష జరిమానా




హైదరాబాద్, జూన్ 20 (ప్రజా మంటలు):
ఇటీవల నగరంలోని పలు హోటళ్లలో టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. బుధవారం రాత్రి సికింద్రాబాద్ ఆల్ఫా హోటల్‌లోసోదాలు చేసిన అధికారులు.. నాసిరకం ఆహార పదార్థాలు వాడుతున్నట్లు గుర్తించారు. పాడైపోయిన మటన్‌తో బిర్యానీ వండుతున్నట్లు గమనించారు. ఫుడ్ ముందుగానే తయారుచేసి ఫ్రిడ్జ్‌లో పెట్టి కస్టమర్లు వచ్చిన వేళ దాన్ని అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఆల్ఫా హోటల్‌లో తయారు చేసే బ్రెడ్‌తో పాటు ఐస్‌క్రీమ్ డేట్ బ్యాచ్ లేకుండా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. టీ ఫౌడర్ కూడా నాసిరకంగా ఉన్నట్లు గుర్తించారు. కిచెన్‌లో అపరిశుభ్రంగా దారుణ పరిస్థితులు ఉన్నట్లు వెలుగులోకి తెచ్చారు. ఈ క్రమంలో నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికారులు హోటల్‌పై కేసు నమోదు చేసి రూ.లక్ష జరిమానా విధించారు.



# ఎస్పీగా డివి శ్రీనివాసరావు బాధ్యతలు

కుమ్రం భీం ఆసిఫాబాద్,జూన్20 (ప్రజా మంటలు):
ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా డీవీ శ్రీనివాస్ రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో పని చేసే ఉద్యోగులు, ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని సీఐలు, ఎస్ఐలు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. నేరాలను అరికట్టేందుకు కృషి చేస్తానని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. పీపుల్ ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానాన్ని అవలంభిస్తామన్నారు. 2007 బ్యాచ్‌కు చెందిన డీవీ శ్రీనివాస్ రావు.. మొన్నటి వరకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు డీసీపీగా పని చేశారు. గతంలో కరీంనగర్ డీఎస్పీ, మహబూబ్‌నగర్ అడిషనల్ ఎస్పీగా, నల్లగొండ జిల్లా విజిలెన్స్ ఎస్పీగా సేవలందించారు.

# పోలీసుల వైఫల్యమే అల్లర్లకు కారణం

## బిజెపి నేతల బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన ఎంపి

మెదక్,జూన్20(ప్రజా మంటలు):
బక్రీద్‌కు రెండు రోజుల ముందు మెదక్‌లో చోటుచేసుకున్న అల్లర్లు పోలీసుల వైఫల్యంతోనే అని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఈ అల్లర్లలో అరెస్టు అయిన బీజేపీ నేతల బెయిల్ పిటిషన్ గురువారం దాఖలు చేశారు. వారి తరపున మెదక్ జిల్లా న్యాయస్థానంలో ఎంపీ, న్యాయవాది రఘునందన్ రావు వాదించారు. సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ... పోలీసుల వైఫల్యాలను కోర్టు పెద్దలకు వివరించామని చెప్పారు. పిటిషన్ ఇచ్చిన వెంటనే పోలీసులు స్పందించి ఉంటే మెదక్‌లో అల్లర్లు జరిగేవి కావని తెలిపారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ 21 కి వాయిదా వేశారన్నారు. కార్యకర్తలకు కష్టమొస్తే అక్కడ రఘునందన్ ఉంటాడని అన్నారు. ఎంపీలకు సన్మానం ఉన్నా ..కార్యకర్తలకంటే ఎక్కువ సన్మానాలు కాదని ఇక్కడికి వచ్చానని అన్నారు. కార్యకర్తల కష్టంతోనే మెదక్ ఎంపీగా గెలిచానని తెలిపారు. వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

# సిఎం చంద్రబాబు సొంత టీమ్ రెడీ

## పలు కీలక స్థానాల్లోకి అనుభవజ్ఞులైన అధికారులు

## పాలనలో ఇక తనదైన మార్కు చూపేలా చర్యలు

## డిజిపిగా ద్వారకాతిరుమల రావు నియామకం



అమరావతి,జూన్20(ప్రజా మంటలు):

అధికారుల బదిలీలతో సిఎం చంద్రబాబు నాయుడు తనకు అనుకూలమైన టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. పాలనలో చెప్పిన పనులు చేసే అధికారులే కాకుండా నిజాయితీగా పనిచేయడం కూడా ముఖ్యమే. అందుకే చంద్రబాబు తనకు నమ్మకస్థులైన వారిని ఎంచుకుంటారు. ఇప్పుడు అధికారంలోకి రావడంతో ఆయన గతంలో పనిచేసిన కొందరు అదికారులను పక్కన పెట్టారు. అలాగే పలువురు అంగటకాగిన వారిని దూరం పెట్టారు. ఈ క్రమంలో ప్రభుత్వంలో కీలక అధికారులను బదిలీ చేశారు. గత ప్రభుత్వానికి సన్నిహితంగా వ్యవహరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు అధికారులపై బదిలీ వేటు పడింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ బుధవారం జారీ చేసిన జిఓలో ఆ అధికారులకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. జిఎడిలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ జాబితాలో పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి వై.శ్రీలక్ష్మి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్, ఎక్సైజ్‌లో ఉన్న రజత్ భార్గవ ఉన్నారు. రాజధాని అమరావతిని దెబ్బతియ్యడం లోనూ, విశాఖలో టూరిజం భవనాలను సిఎంకు కేటాయించవచ్చంటూ నివేదికను రూపొందించడం లోనూ శ్రీలక్ష్మి చురుకైప పాత్ర నిర్వహించారన్న ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వంలోని పెద్దల సూచనల మేరకు ఉపాధ్యాయులపై పెద్దఎత్తున వేధింపు చర్యలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ప్రవీణ్‌ప్రకాశ్‌పై ఉన్నాయి. పెద్దఎత్తున సస్పెన్షన్లకు దిగడంతో పాటు, వైన్‌షాపుల మందు కాపలాకు కూడా ఆయన ఉపాధ్యాయులను వినియోగించారు. ఎక్సైజ్ శాఖలో జరిగిన అవినీతిని అడ్డుకోకపోవడంతో పాటు, సహకరించారన్న ఆరోపణ కూడా రజిత్ భార్గవ్‌పై ఉంది. దీంతో ఈ ముగ్గురికి తాజాగా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఎన్నికల సమయం లో పెన్షన్‌కోసం వృద్ధులను సిఎస్‌తో పాటు, సెర్ప్ సిఇఓ మురళీధర్‌రెడ్డి కూడా ఉద్దేశ్యపూర్వకంగా తీవ్ర ఇబ్బందులు పాల్జేశారన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయనకు కూడా పోస్టింగ్ ఇవ్వలేదు పేదలకు ఇళ్ల పేరుతో సిఆర్‌డిఏ మాస్టర్ ఎ÷–లాను మార్పులో కీలకంగా వ్యవహరించిన వివేక్‌యాదవ్‌ను కూడా జిఏడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఎ÷–లాను మార్పు విషయంలో రైతులు కోర్టుకు వెళ్లారనే ఉద్దేశంతో అభ్యంతరాలకు కూడా సరైన సమయం ఇవ్వకుండా చేశారనే విమర్శలు ఆయనపై ఉన్నాయి. అదే సమయంలో గత టిడిపి ప్రభుత్వంలో సమర్థవంతంగా వ్యవహరించిన అధికారులకు మరలా ప్రాధాన్యత కలిగిన పోస్టింగులు ఇచ్చారు. 2019 వరకూ పోలవరం ప్రాజెక్టు పనుల్లో చురుకుగా వ్యవహరిం చిన కాటంనేని భాస్కర్‌ను తీసుకొచ్చి కీలకమైన సిఆర్‌డిఏ కమిషనర్‌గా నియమించారు. గతంలో సిఎంకు సెక్రటరీగా వ్యవహరించిన పి.ఎస్.ప్రద్యుమ్నను మరలా సిఎం కార్యదర్శిగా నియమించారు.డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తాను రాష్ట్రప్రభుత్వం ఆకస్మికంగా బదిలీ చేసింది. కొత్త డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి ద్వారకా తిరుమలరావును నియమించింది. ఈ మేరకు సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. వాస్తవానికి చంద్రబాబు సీఎం కాగానే.. ద్వారకా తిరుమలరావును డీజీపీగా నియమిస్తారని అంతా భావించారు. ఎన్నికల సమయంలో నాటి డీజీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డిని ఈసీ తొలగించి హరీశ్‌కుమార్ గుప్తాను నియమించింది. ఆయననే కొనసాగించాలని కొత్త ప్రభుత్వం కూడా భావించింది. సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా జరిగిన గందరగోళం ఆయనకు ప్రతికూలంగా మారింది.ఆ రోజున ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. గన్నవరం విమానాశ్రయంలో ప్రధాని మోదీకి స్వాగతం పలికి.. తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబుతో పదవీప్రమాణం చేయించాల్సిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. ఆయన కాన్వాయ్ దాదాపు 40 నిమిషాలు నిలిచిపోయింది. దీంతో ఆయన ప్రధాని మోదీ స్వాగత కార్యక్రమానికి రాలేకపోయారు. ఆ రోజు ట్రాఫిక్ నియంత్రణలో విషయంలో డీజీపీ గుప్తా పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. చివరికి ఆయనే స్వయంగా రంగంలోకి దిగి గవర్నర్ కాన్వాయ్‌కు ట్రాఫిక్ క్లియర్ చేయాల్సి వచ్చింది. ఈ మొత్తం వ్యవహారంపై ప్రధాని మోదీ కూడా అసహనం వ్యక్తం చేశారు. చివరకు తిరుగు ప్రయాణ సమయంలో తనకు వీడ్కోలు పలికేందుకు గన్నవరం విమానాశ్రయానికి ఎవరు రావద్దని ఒక్కరే వెళ్లిపోయారు. అప్పుడే గుప్తాపై బదిలీ వేటు పడుతుందని అనుకున్నారు. కానీ ప్రభుత్వం కొన్నాళ్లు ఆగి బదిలీ చేసింది. ఇప్పుడు ఆయన స్థానంలో సమర్థుడు, నిజాయితీపరుడిగా పేరున్న 1989 బ్యాచ్‌కు చెందిన ద్వారకా తిరుమలరావును నియమించింది. ద్వారకా తిరుమల రావు ప్రస్తుతం ఏపీఎస్ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో కీలక పోస్టుల్లో పనిచేశారు. నిబద్ధత కలిగిన పోలీసు అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. సాధారణంగా డీజీపీని సెలెక్షన్ కమిటీ ఎంపిక చేస్తుంది. ప్రస్తుతం సమయం లేకపోవడంతో ప్రభుత్వం నియమించింది. నేరుగా డీజీపీ పోస్టు ఇవ్వకుండా డీజీపీ (కో–ఆర్డినేషన్) పోస్టులో నియమించింది. ఆ స్థానంలో ఉండి ఆయన డీజీపీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొంది. గుప్తాకు కూడా కీలకమైన హోం శాఖ ముఖ్య కార్యదర్శి బాధ్యత అప్పగించింది.సామాన్య కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి.. జాతీయస్థాయిలో సివిల్స్‌కు ఎంపికైన ఐపీఎస్ అధికారి ద్వారకా తిరుమలరావు. ఇప్పుడు డీజీపీగా ఎంపిక కావడంపై హర్షం వ్యక్తమవుతోంది. తిరుమలరావు గుంటూరు వాసి. దేవాపురంలో జన్మించారు. తండ్రి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ విభాగంలో అధికారిగా పనిచేశారు. వారికి ఇద్దరు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. తిరుమలరావు కృష్ణ నగర్‌లోని మున్సిపల్ స్కూల్లో ఐదో తరగతి వరకు, తర్వాత లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్‌లో పదో తరగతి వరకు చదివారు. కొంత కాలం గుంటూరు టీజేపీస్ కళాశాలలో మేథమేటిక్స్ లెక్చరర్‌గా పని చేశారు. సెంట్రల్ యూనివర్సిటీలో మేథ్స్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించారు. 1989లో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. తిరుమల రావు భార్య వైద్య విభాగంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు. తిరుమలరావు చెన్నై సీబీఐలో కొంతకాలం పనిచేశారు. గుంటూరులో చిన్ననాటి నుంచి తనతో కలిసి చదువుకున్న స్నేహితులతో ఇప్పటికీ మంచి సంబంధాలు ఉన్నాయి.

# నైరుతి ముందే వచ్చినా..కానరాని వర్షాలు

## కేవలం 20శాతం మాత్రమే నమోదు

హైదరాబాద్,జూన్20 (ప్రజా మంటలు):

నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది దేశంలోకి ముందుగానే ప్రవేశించినా వర్షాలు మాత్రం అంతంతగానే కురుస్తున్నాయి. ఇష్టపికీ ఎండవేడిమి, ఉక్కపోత తగ్గడం లేదు. ఇప్పటి వరకు 20శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్టు భారత వాతావరణ విభాగం ఐఎండీ వెల్లడించింది. జూన్ 12–18 మధ్య రుతుపవనాల కదలికల్లో పెద్దగా పురోగతి కనిపించలేదని పేరొన్నది. రానున్న 3–4 రోజుల్లో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, కోస్తాంధ్ర, బీహార్, జార్కండ్‌లో పరిస్థితులు అనుకూలంగా మారనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.జూన్ 1–18 మధ్య భారత్‌లో 64.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు ఐఎండీ వెల్లడించింది. సాధారణంగా ఈ సమయంలో సగటున 80.6 మిమీ వర్షపాతం కురవాల్సి ఉందని తెలిపింది. జూన్ 1నుంచి భారత వాయువ్య ప్రాంతంలో 10.2 మిమీ (సాధారణం కంటే 70శాతం తకువ), మధ్య భారత్‌లో 50.5మిమీ (సాధారణం కంటే 31శాతం తకువ), దక్షిణాదిలో 106.6 మిమీ (సాధారణం కంటే 16శాతం అధికం), తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో 146.7మిమీ అంటే సాధారణం కంటే 15శాతం తక్కువ వర్షపాతం నమోదైనట్టు ఐఎండీ పేరొన్నది.జూన్ దేశవ్యాప్తంగా సాధారణం కంటే తకువ వర్షపాతమే నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల్లో సాధారణం, అంతకంటే ఎకువ, వాయువ్యం, మధ్య భారత్‌లో సాధారణం కంటే తకువ వర్షపాతం నమోదు కావచ్చని పేరొన్నది.

# పర్యాటక భవన్‌లో మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీ

## ఉద్యోగులు లేక.. దర్శనమిచ్చిన ఖాళీ కుర్చీలు



హైదరాబాద్,జూన్20(ప్రజా మంటలు):

హిమాయత్ నగర్ పర్యాటక భవన్‌ను పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టిక, బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలించి అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించకపోవడం, హాజరుశాతం తక్కువగా ఉండటంపై మంత్రి ఆగ్రహించారు. ప్రతీ ఫ్లోర్ తిరిగి ఉద్యోగులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీ కుర్చీలే ఎక్కువగా దర్శనం ఇవ్వడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. సంవత్సర కాలానికి సంబంధించిన అటెండెన్స్ జాబితా తయారు చేయాలని వెంటనే ఆదేశించారు. హాజరుశాతం, ఉద్యోగులు పనితీరుపై త్వరలోనే సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. ఉన్నతాధికాల నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకూ బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సుస్పష్టం చేశారు.



# తెలంగాణలో మరోసారి ఈడీ సోదాలు కలకలం

## పటాన్‌చెరు ఎమ్మెల్యే ఇంట్లో తనిఖీలు

హైదరాబాద్,జూన్20(ప్రజా మంటలు):



తెలంగాణలో ఈడీ సోదాలు మరోసారి కలకలం రేపుతున్నాయి. ఎన్నికల ముందు వరకు ఐటీ, ఈడీ సోదాలతో తెలంగాణ రాజకీయం వేడెక్కిన విషయం తెలిసిందే. ఎన్నికలు పూర్తయిన తర్వాత కూడా ఈడీ సోదాలతో తెలంగాణ రాజకీయం ఆసక్తిరేపుతోంది. పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. గురువారం తెల్లవారు జామున ఈడీ అధికారులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో సోదాలు చేపట్టారు. ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి ఇంట్లో కూడా ఏక కాలంలో తనిఖీలు చేపట్టారు. ఈడీ సోదాల విషయం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. గూడెం మహిపాల్ రెడ్డి సోదరులు ఇద్దరు మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో ఓ కేసులో మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధు అరెస్ట్ కాగా ప్రస్తుతం ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. హైదరాబాద్‌లోని నిజాంపేటలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అల్లుడి ఇంట్లో కూడా అధికారులు సోదాలు చేస్తున్నారు. గతంలో లక్డారం గనుల వ్యవహారంలో వీరిపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసు ఆధారంగానే ఈడీ సోదాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. సోదాల సమయంలో గూడెం మహిపాల్ రెడ్డి సోదరుల ఇళ్ల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటుచేశారు. మరోవైపు మహిపాల్ రెడ్డి ఇంటికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు కేంద్రబలగాలతో భద్రత ఏర్పాటుచేశారు. ఇదిలా ఉండగా మహిపాల్ రెడ్డి అల్లుడు తాజాగా రూ.3కోట్ల ఖరీదైన విలాసవంతమైన కారు కొన్నట్లు సమాచారం.

# బౌద్ధనగర్ లో నులిపురుగుల మందుల పంపిణీ

సికింద్రాబాద్ జూన్ 20 (ప్రజామంటలు):

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం సికింద్రాబాద్ బౌద్ధనగర్ డివిజన్ లో రెడ్ క్రాస్ యూపీహెచ్సీ అధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు అవెర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. స్థానిక బాలాజీ హైస్కూల్ లో నిర్వహించిన కార్యక్రమంలో స్టూడెంట్సుకు అల్బెండోజల్ టాబ్లెట్లను కార్పొరేటర్ కంది శైలజ అందచేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని కార్పొరేటర్ స్టూడెంట్సుకు సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎలిజబెత్ రాణి, బాలాజీ హైస్కూల్ ప్రిన్సిపాల్ సుదీప్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# దయనీయంగా పేద బ్రాహ్మణుల పరిస్థితి

## మాజీ సలహాదారు కేవీ రమణాచారి

హైదరాబాద్,జూన్ 20(ప్రజా మంటలు):



రాష్ట్రంలో పేద బ్రాహ్మణుల పరిస్థితి దయనీయంగా మారిందని ప్రభుత్వ మాజీ సలహాదారు కేవీ రమణాచారి అన్నారు. వేలాది అర్చక కుటుంబాలు పేదరికంలో కొట్టు మిట్టాడు తున్నాయని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితులు చూస్తుంటే కళ్లు చెమరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తన హయాంలో పేద బ్రాహ్మణులను అనేక విధాలుగా ఆదుకున్నారన్నారు. 2017లో రూ.వంద కోట్లతో బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఆలయాల్లో అర్చకులకు కేసీఆర్ గౌరవ వేతనం ఇచ్చారని గుర్తు చేశారు. ధూపదీప నైవేద్య పథకంలో భాగంగా ప్రతి ఆలయానికి నిధులిచ్చారని తెలిపారు. వృద్ధులైన వేద పండితులకు ఆర్థిక సాయం అందించారని వెల్లడించారని, బ్రాహ్మణ విద్యార్థులు విదేశాల్లో చదువుకోవడానికి ఫెలోషిప్ ఇచ్చారని చెప్పారు. కొత్త ప్రభుత్వ పాలనలో బ్రాహ్మణులకు కష్టాలు మొదలయ్యాయని విమర్శించారు. విదేశీ విద్యానిధి కింద చదువుకుంటున్న విద్యార్థులు బాధపడుతు న్నారని చెప్పారు. విదేశీ విద్యానిధికి రూ.30 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ ఎంటర్ ప్రెన్యూర్స్‌కు రూ.15 కోట్లు ఇవ్వాల్సి ఉందని, బ్రాహ్మణపరిషత్ ఉద్యోగులకు 3 నెలలు గా జీతాలు ఇవ్వడం లేదన్నారు. వెంటనే వారికి జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# నిరుద్యోగ యువత ఆందోళన

## నోటిఫికేషన్లు ఇవ్వాలంటూ ధర్నా

హైదరాబాద్,జూన్ 20(ప్రజా మంటలు):

రాష్ట్రంలోని నిరుద్యోగులు ధర్నాల బాట పట్టారు. గ్రూప్–1 మెయిన్స్‌కు 1:100 పిలవాలని, గ్రూప్–2, గ్రూప్–3 పోస్టులు పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. ఇందిరా పార్కు వద్ద చేపట్టిన ఈ ధర్నాకు పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు మద్దతు తెలిపారు.గ్రూప్–2లో 2 వేల పోస్టులు, గ్రూప్ –3లో 3 వేల పోస్టులకు పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో పాటు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రూప్–2, 3 రాతపరీక్షలను డిసెంబర్ వరకు వాయిదా వేయాలన్నారు. ఇక జీవో 46ను రద్దు చేయాలన్నారు. ధర్నాకు హాజరైన అభ్యర్థులు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారి డిమాండ్లను నెరవేరుస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీలు బల్మూర్ వెంకట్, చింతపండు నవీన్ కుమార్ ఇద్దరు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఎన్నో హామీలిచ్చారు. ఇప్పుడు ఎమ్మెల్సీలు అయ్యాక నిరుద్యోగుల బాధలను పట్టించుకోవడం లేదని వాపోయారు. నిరుద్యోగుల సమస్యలపై వారిద్దరూ స్పందించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి వంత పాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా, ఇప్పటి వరకు ఒక్క కొత్త నోటిఫికేషన్ రాలేదన్నారు.



EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com